ప్రజాశక్తి

బుధవారం 3 మే 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

పరిహారం...పరిహాసం

వర్షం బాధిత రైతులకు ని'బంధనాలు'

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

ప్రకృతి వైపరీత్యాలు, ప్రభుత్వాల విధానాలు రైతన్నలను వెన్ను విరుస్తున్నాయి. 2022-23 ఖరీఫ్, రబీ సీజన్లలో సాగైన పలు పంటలు అకాల వర్షాలతో తీవ్రంగా దెబ్బతిన్నాయి. రైతన్నలకు కన్నీటిని మిగిల్చాయి. మరోవైపు ప్రభుత్వం విధిస్తున్న నిబంధనలతో అన్నదాతలకు కనీస పరిహారం అందని పరిస్థితి నెలకొంది. తాజాగా కురిసిన భారీ వర్షాలతో నష్టపోయిన పంటల అంచనాలకు సంబంధించి అనేక నిబంధనలు విధిస్తోంది. కోత పూర్తయిన పంటలను నష్టపరిహారం విషయంలో పరిగణలోకి తీసుకోవద్దని ప్రభుత్వం ఆదేశించినట్లు తెలిసింది. దీంతో అత్యధికంగా నష్ట పోయిన రైతులకు పరిహారం అందే పరిస్థితి లేకుండా పోతోంది. ఉపరితల ద్రోణి కారణంగా కురుస్తున్న వర్షాలకు జిల్లాలో కోత పూర్తయిన 1875 టన్నుల మొక్కజొన్న, 23,380 క్వింటాళ్ల పసుపు తడిచిపోయింది. 300 ఎకరాల్లో దాళ్వా వరి, 600 ఎకరాల్లో మొక్కజొన్న, జొన్న పంటలు నేలవాలాయని వ్యవసాయశాఖ ప్రాథమిక అంచనా వేసింది. ఈ నేపథ్యంలో తుది జాబితా తయారీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తాజాగా మార్గదర్శకాలను విడుదల చేసింది. కోత పూర్తయిన (పోస్టు హార్వెస్టింగ్) తర్వాత తడిచిన పంటలను పరిగణలోకి తీసుకోవద్దని, 33 శాతానికిపైగా నష్టపోయిన పంటలకు సంబంధించిన వాటినే పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. దీంతో పంట నష్టపోయినా పరిహారం దక్కే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. గత ఏడాది డిసెంబర్లో మాండూస్ తుపాను కారణంగా కురిసన వర్షాలకు జిల్లాలో 40 వేల ఎకరాల్లో వరి పనలు నీట మునిగాయి. 14 మండలాల్లో 22,594 ఎకరాలు నేలవాలిందని గుర్తించారు. అలాగే ఈ ఏడాది మార్చిలో కురిసిన వర్షాలకు పీకి పనలపై ఉన్న 20 వేల ఎకరాల్లోని మినుము, పెసర పంటలు తడిచిపోయాయి. రైతులు ఆయా సందర్భాల్లో తీవ్రంగా నష్టపోయారు. అయితే ప్రభుత్వ విధించిన నిబంధనలతో రైతులకు పరిహారం అందలేదు.

మైలవరం ఎఎంసిలో తడిసిన మొక్కజొన్నను పరిశీలిస్తున్న సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పివి.ఆంజనేయులు తదితరులు; సిపిఎం, రైతు సంఘాల నేతలను అడ్డుకుంటున్న సిఐ (పైన)

రైతులను ఆదుకోవాలి : డివి.కృష్ణ, పివి.ఆంజనేయులు

నిరసనకు సిద్ధమవుతుండగా అడ్డుకున్న సిఐ

రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని సీఎం జగన్ చెప్పిన మాటను నిలబెట్టుకోవాలని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు మైలవరం ఎఎంసిలో ఉన్న మొక్కజొన్న, ధాన్యం డిసిపోయింది. తడిసిన పంటలను మంగళవారం డి.వి.కృష్ణతోపాటు రైతు సంఘం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి పివి.ఆంజనేయులు తదితరులు పరిశీలించారు.

(పూర్తి వివరాలు 4వ పేజీలో)

కుండ పోత

- ఎన్టీఆర్ జిల్లాలో 10 మిమీ
- కృష్ణాజిల్లాలో 140.4 మిమీ వర్షపాతం నమోదు
- జనజీవనం అస్తవ్యస్తం
- రహదారులు జలమయం

ప్రజాశక్తి - కృష్ణా, విజయవాడ ప్రతినిధులు : ఉపరితల ద్రోణి ప్రభావంతో ఎన్టీఆర్, కృష్ణాజిల్లాల్లో మంగళవారం భారీ వర్షం కురిసింది. ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా 10.75 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. విజయవాడ నగరంతోపాటు విజయవాడ రూరల్ ప్రాంతాల్లో అధికంగా వర్షపాతం నమోదైంది. సగటున 20 మిల్లీమీటర్లకుపైగా వర్షం పడింది. విజయవాడ రూరల్‌లో 26 మిమీ, విజయవాడ తూర్పులో 22.2, విజయవాడ సెంట్రల్‌లో 21.8, విజయవాడ నార్త్‌లో 21.8, విజయవాడ వెస్ట్‌లో 21.8 మిమీ చొప్పున వర్షం కురిసింది. చందర్లపాడులో 24.8 మిమీ, గంపలగూడెంలో 17.8 మిమీ, జి.కొండూరులో 14.0, ఇబ్రహీంపట్నంలో 13.6, కంచికచర్లలో 12.4, తిరువూరులో 5.6,

(మిగతా 6లో)

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

ప్రజాశక్తి - పెనమలూరు : ప్రభుత్వం పసుపు, మొక్కజొన్న పంటల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి పంట సేకరణ ప్రారంభించి ఉంటే రైతులు పంట నష్టపోయే వారు కాదని, వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే రైతులు తీవ్రంగా నష్టపోయారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

(మిగతా 6లో)

పెనమలూరు మండలంలో మొక్కజొన్నను పరిశీలిస్తున్న కె.రామకృష్ణ తదితరులు

'విశాఖ ఉక్కు' ఉద్యమంపై ఉక్కుపాదం

- పలువురు నేతల గృహ నిర్బంధం
- మరికొందరికి నోటీసులు

విశాఖ ఉక్కు ఉద్యమంపై కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు తదితరులు

ప్రజాశక్తి - విజయవాడ, విజయవాడ అర్బన్ : విశాఖ స్టీల్ ప్లాంటు ప్రభుత్వరంగ పరిశ్రమగా కొనసాగాలంటూ రెండేళ్లకు పైగా విశాఖ ఉక్కు కార్మికులు చేస్తున్న పోరాటానికి మద్దతుగా అఖిలపక్ష రైతు సంఘాల సమన్వయ సమితి పిలుపు మేరకు బుధవారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు నిర్వహించనున్న రాస్తారోకోపై ప్రభుత్వ ఉక్కుపాదం మోపుతోంది. రాస్తారోకోలను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో పలువురు రైతు సంఘాల నేతలను, సిఐటియు, సిపిఎం నేతలను మంగళవారం రాత్రి నుండి గృహ నిర్బంధంలో ఉంచింది. పలువురు నేతలకు పోలీసులు నోటీసులు ఇచ్చి నిరసన కార్యక్రమాలకు వెళ్లొద్దని హెచ్చరించి వెళ్లారు. విజయవాడలోని ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.కేశవరావు ఇంటి వద్ద రాత్రి 9 నుండి గంటల నుండి పోలీసు బందోబస్తు పెట్టారు. అలాగే సిఐటియు నందిగామ మండల నాయకులు కె.గోపాల్ వంటి వద్ద ముగ్గురు పోలీసులను ఉంచారు. సిఐటియు గుడివాడ పట్టణ నాయకులు ఆర్‌సిపి రెడ్డికి పోలీసులు నోటీసులు ఇచ్చి హెచ్చరించి వెళ్లారు. విజయవాడ మాచవరం పోలీసుస్టేషన్ పరిధిలో మొత్తం 10 మంది నేతలను గృహ నిర్బంధంలో ఉంచేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు.

నేడు 'విశాఖ ఉక్కు'పై రాస్తారోకోలకు మద్దతు : సిహెచ్.బాబూరావు

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బుధవారం జరిగే రాష్ట్రవ్యాప్త రాస్తారోకోలకు తమ మద్దతు ఉంటుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు అన్నారు. రాష్ట్రంలోని పార్టీలు, సంఘాలన్నీ కలిసి కేంద్ర ప్రభుత్వంపై, మోడీపై ఉమ్మడి పోరు సాగించాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వ మెడలు వంచి విశాఖ ఉక్కును రక్షించుకోవాలన్నారు.రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కాపాడుకోవాలన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణకు ఈనెల 3న జరిగే రాస్తారోకోను జయప్రదం చేయాలని కోరుతూ విజయవాడ గవర్నర్‌పేటలో బాబూరావు, పలువురు సిపిఎం, సిఐటియు నేతలు మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ పోరాట వేదిక చైర్మన్ సీహెచ్.నర్సింగరావు రూపొందించిన పత్రాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం, సిఐటియు నేతలు కే.దుర్గారావు, టి.ప్రవీణ్, ఎం.బాబురావు, బి.లక్ష్మణ, భూలోకం తదితరులు పాల్గొన్నారు.

నేడు లారీలు బంద్ : కృష్ణాజిల్లా లారీ యజమానుల సంఘం పిలుపు

విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని, పోరాట ఫలితంగా సాధించిన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని నష్టాల సాకు చూపి కేంద్రప్రభుత్వం ప్రైవేటుపరం చేసే కుటిలయత్నాలను సహించేది లేదని ది కష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తుమ్మల లక్ష్మణస్వామి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విశాఖ స్టీల్ ప్లాంటు ప్రభుత్వరంగ పరిశ్రమగా కొనసాగాలంటూ రెండేళ్లకు పైగా విశాఖ ఉక్కు కార్మికులు చేస్తున్న పోరాటానికి మద్దతుగా అఖిలపక్ష రైతు సంఘాల సమన్వయ సమితి పిలుపు మేరకు బుధవారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు నిర్వహించనున్న రాస్తారోకోకు సంఘీభావంగా రాష్ట్వవ్యాప్తంగా లారీలను ఎక్కడికక్కడే నిలుపుదల చేయాలని ఆయన లారీ యజమానులకు పిలుపునిచ్చారు.

మహిళపై యాసిడ్ దాడి

ప్రజాశక్తి - పెడన : కృష్ణాజిల్లా పెడనలో ఓ మహిళపై యాసిడ్ దాడి జరిగింది. పట్టణంలోని 20వ వార్డు రామలక్ష్మి వివర్స్ కాలనీలో నివాసముంటున్న మొక్క కరుణ కుమారి అనే మహిళ ఇంట్లోకి వైఎస్‌ఆర్ కాలనీకి చెందిన వాసా రాముడు అనే వ్యక్తి సోమవారం అర్థఅర్ధరాత్రి చొరబడి ఆమె ముఖంపై బాత్‌రూమ్‌కు వాడే యాసిడ్‌ను పోశాడు. దీంతో భయభ్రాంతులకు గురైన కరుణ కుమారి కేకలు వేయడంతో పరారయ్యాడు. సిఐ ప్రసన్న వీరయ్య గౌడ్ కథనం ప్రకారం...40 ఏళ్ల వయసు గల కుమారి స్థానికంగా ఉన్న కాలంకారి కార్ఖానాలో పనిచేస్తోంది. అదే వార్డుకు చెందిన 55 ఏళ్ల వాసా రాముడు కుమారుడు అదే కార్ఖానాలో గుమస్తాగా పనిచేస్తున్నాడు. ఈనేపథ్యంలో రాముడికీ, కుమారికి పరిచయం ఏర్పడింది. బాధితురాలు తన కుటుంబ అవసరాల నిమిత్తం రాముడు వద్ద వడ్డీకి రూ.30 వేలు అప్పుగా తీసుకుంది. వారిద్దరికి ఉన్న పరిచయంతో బాధితురాలి ఇంటికి తరచు వస్తూపోతూ ఉంటాడు. ఈక్రమంలో సోమవారం రాత్రి ఇద్దరూ ఫోన్లో మాట్లాడుకున్నారు. ఆ తర్వాత అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో బాధతురాలి ఇంటికి రాముడు వెళ్లాడు. అనంతరం వంటగదిలో ఇద్దరి మధ్య స్వల్ప ఘర్షణ జరిగింది. దీంతో అతడు పక్కనే ఉన్న బాత్‌రూమ్‌కు వాడే యాసిడ్ సీసా తీసుకుని బెదిరించే ప్రయత్నం చేశాడు. ఈక్రమంలో జరిగిన పెనుగులాటలో యాసిడ్ ఆమె ముఖం, చేతులపై పడి గాయాలయ్యాయి. సిఐ వీరయ్య గౌడ్, ఎస్ఐ రవి చంద్ర కుమార్ కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేశారు.

యాసిడ్ దాడిలో గాయపడిన కరుణ కుమారి

మున్సిపల్ కార్మికులు, సిపిఎం, సిఐటియు నేతలపై అక్రమ కేసు కొట్టివేత

వార్త 6లో

డ్వాక్రా సంఘాల అభివృద్ధికి సహకరించాలి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-కంచికచర్ల: డ్వాక్రా సంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదిగేందుకు సిబ్బంది సహకరించాలని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు అన్నారు. పెండ్యాల గ్రామంలో నియోజకవర్గంలో నాలుగు మండలాల డ్వాక్రా సంఘాల సభ్యులు, ఏపియం, సిసి అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ పొదుపు సంఘాలను బలోపేతం చేస్తూ లాభాల బాటలో పయనించే విధంగా చర్యలు చేపడుతున్నారన్నారు. డ్వాక్రా మహిళల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆశయాలకు, ఆలోచనలకు అనుగుణంగా అధికారులు కూడా బాధ్యతాయుతంగా పనిచేయాలని, పొదుపు సంఘాల మహిళలకు జవాబుదారీగా అధికారులు ఉంటూ, మహిళల బ్యాంకు ఖాతాల రుణాల చెల్లింపులు తదితర విషయాలపై వారికి పూర్తి సమాచారం అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బషీర్, జడ్పీటీసీ ఆమర్లపూడి కీర్తి, నాలుగు మండలాల ఏపీఎంలు భాస్కర్, సుబ్రహ్మణ్యం, వెంకటరమణ, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పెన్షన్లు మంజూరు చేయాలి : సత్యబాబు

ప్రజాశక్తి-వన్‌టౌన్: పలు తప్పుడు కారణాలతో అర్హులైన పెన్షన్ దారులు పెన్షన్ పొందలేక అన్యాయానికి గురవుతున్నారని అటువంటి

తప్పుడు నిబంధనలు ఎత్తివేసి అర్హులకు పెన్షన్లు మంజూరు చేయాలని సీపీఎం కార్పొరేటర్ బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. మంగళవారం డివిజన్ పర్యటనలో పలువురు పేదలు తమ బాధలు తెలియజేశారు. సత్యబాబు మాట్లాడుతూ నిబంధనల పేరుతో పెన్షన్లు తొలగింపు సరికాదన్నారు.

ఉద్యోగ నియామక పత్రాలు అందజేత

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ నియోజకవర్గ ప్రాంత మహిళలకు పాలిటెక్నిక్ మహిళా కళాశాల వరం లాంటిదని నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్‌రావు పేర్కొన్నారు. మంగళవారం ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఉద్యోగ విజయోత్సవాల కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఇటీవల నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో ఎంపికైన విద్యార్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో 60 శాతం మంది ఫైనల్ ఇయర్ విద్యార్థులు ఉద్యోగాలు సాధించటం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపల్ రమేష్‌బాబు, హెచ్‌వోడీలు పద్మ సుభాషిని, సుబ్బారావు ఏకే స్వామి, టిపిఓ రాంబాబు, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఎ.కొండూరు: మండలంలోని కిడ్నీ బాధితులను ఆదుకోవడం తన బాధ్యతగా భావిస్తానని టిడిపి సీనియర్ నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. మంగళవారం 313 మంది కిడ్నీ

వ్యాధిగ్రస్తులకు ఒక్కొక్కరికి మూడు వేలు చొప్పున రూ.9.39లక్షలను చెక్కుల రూపంలో అందజేశారు. కిడ్నీ బాధితులకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని భూగర్భంలో పలుకు రాయి అధికంగా ఉండటం వల్ల తాగు నీటిలో సిలికా అధిక శాతంలో ఉందని వైద్యులు చెబుతున్నారన్నారు. కృష్ణా జలాలను ఈ ప్రాంత ప్రజలకు తాగునీరుగా అందించడమే శాశ్వత పరిష్కారమన్నారు. భవిష్యత్తులో కూడా కేశినేని ఫౌండేషన్ ద్వారా కిడ్నీ బాధితులకు తమ వంతు సహకారం అందిస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తిరువూరు టిడిపి ఇన్చార్జి శావల దేవదత్, మాజీ ఏఎంసీ ఛైర్మన్ అలవాల రమేష్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు పిన్నమనేని శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ కొరివి రామారావు, ఎ.కొండూరు మాజీ సర్పంచ్ బలుమూరి నాగపద్మ గిరిజన సంఘం నాయకులు గోపిరాజు, మాజీ సర్పంచులు చంద్రు నాయక్, జాన్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానా

ప్రజాశక్తి-విజయవాడ: బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేస్తే జరిమానాలు విధించడం జరుగుతుందని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. సర్కిల్-3 పరిధిలోని 13,14 డివిజన్లలోని శానిటేషన్ తీరును మంగళవారం కమిషనర్ పరిశీలించారు. స్థానిక 13వ డివిజన్ జె.డి నగర్, 14 డివిజన్‌లోని శాంతి నగర్, ఎన్ఎస్ఎం స్కూల్ ఏరియా, దర్శిపేటలో చెత్త సేకరణ

పనులను కమిషనర్ పరిశీలించారు. డివిజన్ పరిధిలోని శానిటేషన్ సిబ్బంది హాజరును కమిషనర్ పరిశీలించారు. డోర్ టు డోర్ చెత్త సేకరణ యూజర్ చార్జీలను క్రమం తప్పకుండా నగర వాసులు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో 14 వ డివిజన్ కార్పొరేటర్ చింతల సాంబశివరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కరిముల్లా పాల్గొన్నారు.

సిపిని కలిసిన నూతన ఎసిపి

ప్రజాశక్తి-విజయవాడ: ఎన్టీఆర్ జిల్లా సెంట్రల్ డివిజన్ ఏసిపిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పి భాస్కర్ పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎసిపిల సాధారణ బదిలీల్లో భాగంగా ఇంటిలిజెన్స్ డిఎస్‌పిగా పనిచేస్తున్న పి.భాస్కరరావు మంగళవారం ఎన్టీఆర్ జిల్లా సెంట్రల్ డివిజన్ ఏసిపిగా బదిలీ అయ్యారు.

అన్న క్యాంటీన్‌కు వితరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని బుదవాడ గ్రామానికి చెందిన గుగులోతు రమేష్ జగ్గయ్యపేట అన్న క్యాంటీన్‌కు 10 బస్తాల బియ్యం, 50 కేజీల కందిపప్పు, 4 బస్తాల ఉల్లిపాయలు మరియు ఇతర సామాగ్రిని వితరణగా తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరాంఎమ్ రాజగోపాల్, శ్రీరాం చినబాబు ద్వారా అన్న కాంటీన్ కు అందజేశారు. ఈ సందర్భంలో రమేష్ మాట్లాడుతూ పేదల ఆకలి తీరుస్తున్న అన్నా క్యాంటీన్ కు తన వంతు సహాయ సహకారాలు అందించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గెల్లా వైకుంఠేశ్వరరావు, షేక్.మాబు మియ, ఓర్సు నరసింహారావు, తాళ్లూరి శివ, గునిసెట్టి శ్రీను, పిట్ల శ్రీకాంత్, నరసింహ పాల్గొన్నారు.

బిసిల ద్రోహి జగన్ : సౌమ్య

ప్రజాశక్తి-నందిగామ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బీసీల ద్రోహి అని నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య విమర్శించారు. నందిగామ కాకాని నగర్‌లోని సౌమ్య కార్యాలయంలో రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గ, మండల టిడిపి బీసీ సెల్ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీసీల ఓట్లతో గద్దెనెక్కిన జగన్ మొదటి రోజు నుంచి బీసీలను నయవంచనకు గురి చేస్తున్నారని విమర్శించారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి బీసీ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేసి, కార్పొరేషన్ నిధులను నవరత్నాల పేరిట దారి మళ్లించారని అన్నారు. బీసీల కోసం ఉపయోగించాల్సిన రూ.75,760 కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కనపర్తి శ్రీనివాసరావు, వీరంకి వీరస్వామి, నూకానమ్మ, కాసర్ల లక్ష్మీనారాయణ, మనబోతుల శ్రీరాము, దాసరి ఏసుప్రభు, దుద్దుకూరి శ్రీను, అల్లాడి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

జైనుల శోభాయాత్ర

ప్రజాశక్తి-వన్‌టౌన్: ప్రపంచానికి జైన ధర్మం ఆదర్శప్రాయమైనదని ప్రముఖ జైన గురువు ఖర్తర్ గచ్ఛాధిపతి ఆచార్య జిన్‌మణిప్రభ సూర్జీ అన్నారు. శ్రీ సంభవనాథ్ జైన్ శ్వేతాంబర్ మూర్తిపూజక్ సంఘ్ ఆధ్వర్యంలో జైన్ శాసన్ స్థాపనా దివాస్ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. జైన మతం ఆరంభమైన రోజును పురస్కరించుకొని పాతబస్తీలోని జైన ఆలయాల్లో జైన ధ్వజ వందనంతో పాటుగా పలు విశేష కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మార్వాడీ గుడి వీధిలోని ఆరాధనా భవన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జైన గురువు ఆచార్య జిన్‌మణిప్రభ సూర్జీ ప్రసంగించారు. తొలుత జైన శాసన్ స్థాపనా దివాస్ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువులు ఆధ్వర్యంలో ధ్వజ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ప్రవీణ్‌కుమార్ బోడోతరియా, పన్నాలాల్‌జైన్‌లు వేదికలను ప్రారంభించారు. సాయంత్రం జరిగిన ప్రవచన కార్యక్రమంలో జైన గురువు మునిరాజ్ అభినందన్‌సాగర్ విజయజీ అనుగ్రహభాషణ చేశారు.

పింఛను అందజేసిన గద్దె

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: 2019లో తనకు ఓటు వేసి గెలిపిస్తే రు. 3వేలు పెన్షన్ చేస్తామని చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చాక రూ.3 వేలకు పెంచకపోగా వేలాది మంది పెన్షన్లను రద్దు చేశారని, జగన్ రద్దు చేసిన పెన్షన్లను 2024లో తేదేపా అధికారంలోకి రాగానే తిరిగి ఇస్తామని శాసన సభ్యులు గద్దె రామమోహన్ పేర్కొన్నారు. ఇటీవల 6వ డివిజన్‌లో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పర్యటనలో గులాంమొయిద్దీన్ నగర్ కొండ ప్రాంతంలో నివసించే రెండు చేతులు లేని కొయ్యన సూర్యనారాయణను గద్దె రామమోహన్ కలిసి తనకు టిడిపి ప్రభుత్వంలో పెన్షన్ వచ్చేదని, ప్రస్తుత జగన్ ప్రభుత్వంలో తన పెన్షన్ రద్దు చేశారని ఆవేదన చెందారు. ఆసమయంలో ప్రభుత్వం పెన్షన్ ఇచ్చే వరకు తన సొంత నిధులతో ప్రతి నెల రు. 3వేలు పెన్షన్ ఇస్తానని హామి ప్రకారం గద్దె రామమోహన్ మంగళవారం ఉదయం సూర్యనారాయణకు పెన్షన్ అందచేశారు.

సకాలంలో విత్తనాలు, ఎరువులు అందజేయాలి : ఉదయభాను

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు వ్యవసాయ శాఖ అధికారులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్ సీజన్ దష్టిలో ఉంచుకొని రైతులకు విత్తనాల పరంగాగాని, ఎరువుల పరంగాగాని ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆర్బీకేల ద్వారా రైతులకు ఎరువులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. రైతులకు ప్రతి, మిరప నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించాలని ఆదేశించారు. రైతులందరూ కూడా తమ గ్రామాల్లో ఉన్న రైతు భరోసా కేంద్రం నందు ఈనెల 3వ తేదీ లోపు వారి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ధాన్యం సేకరణ విషయంలో గత ప్రభుత్వం ఏరోజు కూడా రైతులకు మేలు చేయలేదని, మన ప్రభుత్వంలోనే రైతులకు మేలు అధికంగా జరిగింది అని అన్నారు. పట్టణంలోని అగ్రి ల్యాబ్ నందు భూసార పరీక్షలు, విత్తన పరీక్షలు తదితర పరీక్షలకు ఈ అగ్రి ల్యాబ్ ఎంతగానో ఉపయోగపడుతుందని రైతులందరికీ విషయాన్ని తెలియజేయాలని తెలిపారు. నియోజకవర్గంలో కొన్నిచోట్ల ఈక్రాప్ నమోదు విషయంలో సచివాలయ సిబ్బంది

వ్యవసాయ శాఖ అధికారులకు పేర్లు ఆలస్యంగా పంపారని దాని ద్వారా కొంతమంది రైతులకు క్రాప్ ఇన్సూరెన్స్ అందలేదని ఆ విషయంపై కూడా సమీక్ష నిర్వహించాలని అన్నారు. త్వరలో ప్రభుత్వంతో మాట్లాడి వారికి ఇన్సూరెన్స్ అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడి శ్రీనివాస్, ఎంపీపీలు చెంబేటి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ గుంటుపల్లి వాసు, జడ్పిటిసిలు పూట్ల నాగమణి ఏసుపోగు దేవమణి, మండల వ్యవసాయ శాఖ సలహాదారుడు పటాల వెంకటేశ్వర్లు, చెంచు బెనర్జీ, సామినేని లక్ష్మీనారాయణ, దేవినేని రామారావు, జిల్లా రైతు సంఘం సభ్యులు సయ్యద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మకు హారం బహూకరణ

ప్రజాశక్తి-వన్‌టౌన్: దుర్గగుడి అమ్మవారికి హైదరాబాద్‌కు చెందిన సీఎం రాజేష్, ప్రకతి సుమారు రూ.20 లక్షల విలువ జేసే 180 గ్రాములు బరువు గల బంగారు డైమండ్స్ హారంను ఆలయ కార్యనిర్వాహణాధికారి దర్శముళ్ల భ్రమరాంబని కలిసి విరాళంగా అందజేశారు. ఆలయ అధికారులు దాతలకు అమ్మవారి దర్శనము కల్పించి ప్రసాదములు, శేషవస్త్రం అందజేశారు.

వైసిపి అభివృద్ధికి కృషి : పద్మ

ప్రజాశక్తి-వత్సవాయి: వైసిపి అభివృద్ధికి ఎనలేని కషి చేస్తానని వైసిపి మహిళా అధ్యక్షురాలు చలివేరు పద్మ అన్నారు. మండల కేంద్రమైన వత్సవాయిలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ వైసిపి మహిళా సంఘం అధ్యక్షురాలుగా ఎంపిక చేసిన సామినేని ఉదయభానుకి కతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వేసుకోకు దేవమణి, గ్రామ వైసిపి అధ్యక్షులు రంగు చెట్టు ముత్తయ్య, మాజీ సర్పంచ్ గుత్తా శంకర్రావు, ఉప సర్పంచ్ చింతల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: వేసవి తాపాన్ని తీర్చేందుకే చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పద్మశాలి సంఘం ప్రెసిడెంట్ పెనుమల్లి చంద్రమౌళి అన్నారు. మంగళవారం 9వ రోజు చలివేంద్రంలో చెరుపల్లి పాపారావు పద్మ దంపతుల సహకారంతో ఆయుర్వేదిక్ మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ జూన్ వరకు ఈ చలివేంద్రంలో ప్రతిరోజ చల్లటి మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏనుగుల వీరబాబు, పెనుమల్లి రాంబాబు, కర్నాటి కరుణాకర్, తుమ్మ ధనంజయ్, పొట్ట బత్తిన గంగాధర్, సంగెపు వినయ్, కుప్పడపు సురేష్, సంగెపు నాగేశ్వరరావు, బొట్ల వీరభద్రం, గోలి సాయి, గోసిక శీను, కర్నాటి మురళి, సంగెపు రాజశేఖర్, పొట్ట బత్తిన రఘు, తుమ్మ ధనుంజయ్, మహేశ్వర సాయి, యాపిల్ శ్రీను, అల్లి రవిచంద్ లు పాల్గొన్నారు.

కీసరలో అన్నదానం

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్ల మండలం కీసర గ్రామంలో జాతీయ రహదారి పక్కన గల శివాలయం 9వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పరిటాల వీరభద్రరావు, వైసిపి నాయకులు రాము, వేల్పుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఆరిఫ్

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా షేక్ ఆరిఫ్‌ను నియమిస్తూ ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ మంగళవారం నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఆరిఫ్ మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

ఉత్సాహంగా వేసవి క్రీడలు

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మండలంలో ఉచిత వేసవి క్రీడా శిబిరాలు మంగళవారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఆంధ్ర ప్రదేశ్ క్రీడా ప్రాధికారిక సంస్థ, కృష్ణాజిల్లాప్రాధికారిక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరాలను నిర్వహించారు. కృష్ణాజిల్లాప్రాధికారిక సంస్థ అధికారిణి కోడె ఝాన్సీలక్ష్మి, గన్నవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ నిడమర్తి సౌజన్య బాలుర ఉన్నత క్రీడా ప్రాంగణంలో కబడ్డీ, ఫెన్సింగ్ , హ్యాండ్ బాల్ శిక్షణ శిబిరాలు ప్రారంభించారు. దావాజిగూడెం జడ్పీ హై స్కూల్లో బుద్దవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ బడుగు

ఆటలపోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

బాలమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఝాన్సీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత బాల బాలికల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించటానికి వారిలో నైపుణ్యాలను వెలికితీసేందుకు ఈ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించామన్నారు. సర్పంచ్‌లు సౌజన్య, బాలమ్మ మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవుల్లో సమయం వృథా చేయకుండా వేసవి శిక్షణ శిబిరాల్లో పాల్గొనాలని కోరారు. క్రీడలు శారీరిక, మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయన్నారు. తద్వారా ఉత్తమ విద్యార్థులు గా రాణిస్తారన్నారు. స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు త్వరితంగా వచ్చే అవకాశాలు ఉన్నాయని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల విద్య కమిటీ చైర్మన్ నిడమర్తి రామారావు, చంద్రశేఖర్ రావు,ప్రసాదరావు, సీపీఎం నాయకులు బడుగు మరియదాసు, శిక్షణ శిబిరం సమన్వయ కర్తలు దాసరి శ్రీ హర్ష , ధనియాల నాగరాజు, వ్యాయమ ఉపాధ్యాయులు కె.టాన్యా, గిరి,ఎన్ శ్రీదేవి, కరెటె కోచ్ వెంకటరావు, వల్లూరి చక్రవర్తి, తిరివీధి బలగంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల తీరు బాధాకరం : సిపిఎం

ప్రజాశక్తి - గుడివాడ

పోలీసు విభాగం ద్వారా ముద్రించని నోటీసులు జారీ చేయడాన్ని సిపిఎం గుడివాడ పట్టణ కార్యదర్శి ఆర్ సి పి



రెడ్డి తీవ్రంగా ఖండించారు. గుడివాడలోని సిపిఎం కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బుధవారంనాడు రాష్ట్ర వ్యాప్తంగా విశాఖ ఉక్కు పరిరక్షణ కమిటీ పోరాట కమిటీ జాతీయ రహదారులపై రాస్తారోకోలు పిలుపునిచ్చిందన్నారు. గుడివాడ పట్టణ పోలీసులు అత్యుత్సాహం చూపిస్తూ విశాఖ ఉక్కు పోరాట సమితి ఇచ్చిన పిలుపు రాస్తారోకో హైవేలో దిగ్బంధం ధర్నా కార్యక్రమాలు కూడా చేయకూడదని నోటీసులు జారీచేశారన్నారు. ఏ స్టేషను పోలీసులు ఇచ్చారో కూడా అర్థం కాని పరిస్థితిలో నోటీసు ఉందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు చంద్రగిరి శివనాగ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి-పెదపారుపూడి

కంకిపాడు-గుడివాడ ప్రధాన రహదారి మానికొండ సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పెదపారుపూడి గ్రామానికి చెందిన గుంజ అభినయ్ కుమార్ (25) మృతిచెందాడు. పెదపారుపూడి నుంచి విజయవాడ వెళ్తుండగా నందమూరి అడ్డరోడ్డు దాటి మానికొండ సమీపంలోకి వస్తుండగా గుడివాడ నుంచి కంకిపాడు వెళ్తున్న కారు ద్విచక్ర వాహనదారుడిని వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అభినయ్‌కుమార్ అక్కడికక్కడ మృతి చెందినట్లు సమాచారం. యువకుడు మృతిపట్ల పెదపారుపూడి సర్పంచ్ చప్పిడి సమీరా తీవ్ర సంతాపం తెలిపారు.

ఉపాధ్యాయులను సత్కరిస్తున్న విద్యార్థులు

రుద్రపాక పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి-గుడివాడ

పిన్నమనేని వీరయ్యచౌదరి మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రుద్రపాకలో 1983-88 పూర్వవిద్యార్థుల కలయిక మంగళవారం గుడివాడలోని ఏలూరురోడ్డులోని శ్రీవెంకటేశ్వర పంక్షన్ హాలులో జరిగింది. విద్యార్థులు ఆనాటి తీపి జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ ఆటపాటలతో అపూర్వ కలయికకు వన్నె తెచ్చారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా విద్యార్థులు తమకు విద్యా బుద్ధులు నేర్పి ఉన్నత శిఖరాలకు అధిరోహించేందుకు దోహదపడిన గురువులకు పాదాభివందనాలు చేసి ఆశీర్వచనాలు తీసుకున్నారు. విద్యార్థులు తమ తోటి సహచరుల మంచి చెడులను అడిగి తెలుసుకున్నారు. కొందరు తమ పిల్లలతో మరికొందరు తమ జీవిత సహచరులతో సమ్మేళనానికి విచ్చేయడంతో పంక్షన్‌హాల్ ఆవరణ కళాకాంతులతో నిండింది. ఏలూరురోడ్డు పూర్వ విద్యార్థులతో నిండాయి. తాము చిన్నప్పటి నుంచి చదువుకున్న, ఆడుకున్న ప్రాంతాలు, తరగతి గదులలో సేద తీరినా తమ తీపి జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. ఈ క్రమంలో మంచి పనులు, సేవా కార్యక్రమాలు చేసేందుకు ప్రణాళికను రచించుకునేందుకు ఈ సమ్మేళనం వేదికగా నిలిచింది. సాయంత్రంకు విద్యార్థుల్లో నిరాశ నిస్పృహలు చోటు చేసుకున్నాయి. 35 ఏళ్ళ తరవాత కలిసిన తాము తిరిగి విడిపోతున్నామనే బాధ పూర్వ విద్యార్థుల కళ్లల్లో స్పష్టంగా కనిపించింది. ప్రతి ఏడాది ఏదో ఒక సందర్భంలోనైనా అందరూ కలవాలి అనే ఆలోచన ప్రతి ఒక్కరి మనసుల్లోనూ మెదిల్లింది. దీనికి కార్యరూపం దాల్చేందుకు సంసిద్ధులు అవుదామని నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా గురువులు గుత్తా రమేష్, కె.సత్యనారాయణ, తుర్లపాటి జగన్‌మోహనరావు, పొట్లూరి శేషగిరిరావు, చైతన్య పార్థులను విద్యార్థులు ఘనంగా సత్కరించారు. విజయవంతం చేసేందుకు కృషి చేసిన గూడపాటి నిర్మల, గుత్తా ఫణిప్రసాద్, పి.మురళీ, పి.సుధాకర్, టి.శ్రీను, కె.శ్రీనివాసరావు, పి.ఉమా, వి.శ్రీనివాసరావు, జ్యోత్స్న, పూర్వవిద్యార్థులను పలువురు అభినందించారు. ఈ కలయికలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తడిసిన మొక్కజొన్న

ప్రజాశక్తి-ఉయ్యూరు

ఓ వైపు మండే ఎండ మరో వైపు వాన దోబుచులాడుతూ రైతులను వరుగులు పెట్టించాయి. చిన ఓగిరాల, గండిగుంట, పెదఓగిరాల గ్రామాల పరిధిలో మొక్కజొన్న

మొక్కజొన్నను ఆరబెడుతున్న రైతులు

పండించిన రైతులు యంత్రాలతో మొక్కజొన్న గింజలు ఒలిపించి ఆరబెట్టారు. ఈ తరుణం లో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు తడిసి పోకుండా గింజలు పోగుచేసి వాటి పై పరదాలు కప్పి కాపాడుకునే ప్రయత్నాలు చేశారు. ఈపరిస్థితుల్లో మంగళవారం ఉదయం ఎండకాయడంతో కప్పిన పరదాలు తొలగించి ఆరబెట్టారు. అంతలోనే మబ్బు కమ్మి వర్షం కురవడంతో హడావిడిగా పోగుచేసి పరదాలు కప్పారు. మరికొద్దిసేపటికే ఎండరావడంతో మళ్లీ పరదాలు తొలగించారు. పగలంతా కొద్దిసేపు ఎండ మరికొద్దిసేపు వాన రైతులను పరుగులు తీయించాయి. రైతు వెనిగళ్ల కుటుంబరావు మాట్లాడుతూ పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షాలు రైతులను నష్టాల ఊబిలో కూరుకుపోయేలా చేస్తున్నాయన్నారు. పది ఎకరాల్లో మొక్కజొన్న పంట పండించి చేతికొస్తున్న తరుణంలో ప్రకృతి పగబట్టిందన్నారు. పెద ఓగిరాలకు చెందిన రైతు అంజిరెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాలు నిండా ముంచాయని ఆవేదన వ్యక్తంచేశారు. పసుపు, మొక్క జొన్న పంటలకు వర్షాలు తీవ్ర నష్టం కల్గించాయన్నారు. పంటలు పనికి రాకుండా పోయే ప్రమాదం ఉందన్నారు.

ఉయ్యూరులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి-ఉయ్యూరు

ఒక్క ఛాన్స్ అన్నాడని ఓట్లేసి గెలిపిస్తే ముఖ్యమంత్రి అయ్యాక జగన్మోహనరెడ్డి చేసిందేమీ లేదని ప్రజలు ఏవగించుకుంటున్నారని టీడీపీ నాయకులు ఆరోపించారు. స్థానిక 20వ వార్డులో మంగళవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించి రాష్ట్రప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను

మాట్లాడుతున్న టిడిపి నాయకుడు

వివరించారు. ప్రభుత్వ అసమర్థ, అవినీతి పాలనపై తెలుగుదేశం పార్టీ చేస్తున్న పోరాటానికి మద్దతు ఇవ్వాలని నాయకులు కోరారు. వార్డు కౌన్సిలర్ పంద్రాజు సుధారాణి మాట్లాడుతూ రోడ్డు అధ్వానంగా ఉన్నా పట్టించుకోవడం లేదనానరు. పార్టీ బూత్ కన్వీనర్ పంద్రాజు చిరంజీవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు గుర్నాధరావు, మాజీ చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు, క్లస్టర్ ఇన్‌ఛార్జి వాసు,, జయదేవ్, కుటుంబరావు, శివ, సుబ్బారావు, నరేష్, అప్పలనాయుడు పాల్గొన్నారు.

ఇస్లాంపేటలో రోడ్డుపై మురుగునీటి ప్రవాహం

ప్రజాశక్తి-గన్నవరం

మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గన్నవరం గ్రామ ఇస్లాంపేటలో మురుగునీరు రోడ్లపై తాండవం చేస్తోంది. ఈ సందర్భంగా స్థానిక ఇస్లాంపేట వాసులు మాట్లాడుతూ ఇస్లాంపేటలో

డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని పేర్కొన్నారు. డ్రెయినేజీ లేక మురికి నీరు ముందుకు సాగటం లేదని పేర్కొన్నారు. షాదీఖానా వద్ద నుండి నూజివీడు ఆర్అండ్‌బి రోడ్డు వరకు డ్రెయినేజీ సరిగ్గా లేక మురికినీరు ముందుకెళ్లటం లేదని తెలిపారు. రోడ్డు మొదట కల్వర్టు లేక నీరు ముందుకు సాగటం లేదని పేర్కొన్నారు. షాదీఖానా ముందు ఉన్న సిమెంటు రోడ్డు పల్లంగా ఉండటంతో రోడ్డుపైనే డ్రెయినేజీ నీరంతా పారుతోందని తెలిపారు. మురుగునీటి సమస్యలపై దోమలు, ఈగలు వృద్ధి చెందుతున్నాయని, అంటువ్యాధులు ప్రబలుతున్నాయని వాపోయారు. తరచూ జ్వరం, వాంతులు, విరోచనాలు వంటి సమస్యలతో పిల్లలు , పెద్దలు ఆసుపత్రుల పాలవుతున్నారని తెలిపారు. ఈ సమస్యపై గన్నవరం శాసనసభ్యులు ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ స్పందించాలని కోరుతున్నారు.

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ (గన్నవరం)

వృద్ధులు, అనాథలు, వికలాంగులకు ఒక్క పూటైనా వారి ఆకలి తీర్చాలన్న సదుద్దేశంతో సమాచార హక్కు చట్టం ప్రచార సమితి అమరావతి హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం అన్నదాన వితరణ చేస్తున్నామని కోట వారి చేయూత ఫౌండేషన్, ప్రచార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కోట సురేష్ తెలిపారు. బాపులపాడు గ్రామం హనుమాన్‌జంక్షన్‌లో 26వ వారం ప్రచార సమితి రాష్ట్ర కార్యదర్శి షేక్ కరీం బాషా భార్య సోమవారం రాత్రి ఆడపిల్లకి జన్మనిచిన సందర్భంగా కోట వారి చేయూత ఫౌండేషన్ వారి పర్యవేక్షణలో జంక్షన్ నాలుగు రోడ్ల వెంబడి అన్న ప్రసాదం ప్యాకెట్లు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కోట వారి చేయూత ఫౌండేషన్, ప్రచార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కోట సురేష్, జిల్లా కన్వీనర్ తిరుమలశెట్టి రవి, మండల కన్వీనర్ కాలి కిరణ్ బాబు, సహాయ కార్యదర్శి వంపుగాని రాజా రమేష్, కార్యవర్గసభ్యులు నూకల శ్రీకాంత్, జింకా నలగామ రాజు, సిలారపు ఏసురత్నం పాల్గొన్నారు.

రంగా విగ్రహాన్ని పెట్టించండి చూద్దాం : టిడిపి

ప్రజాశక్తి-గుడివాడ

మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) ఎన్నికల్లో రంగా బొమ్మ పెట్టుకుని కాపులు ఓట్లు దండుకుంటున్నారని టిడిపి సీనియర్ నాయకుడు, కాపు సంఘం సభ్యుడు పంద్రాజు సాంబశివరావు విమర్శించారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో కాపు నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో కొడాలి నాని ఇచ్చిన మాటా ప్రకారం స్థానిక నెహ్రూచౌక్‌లో వంగవీటి రంగా విగ్రహం ఏర్పాటు చేస్తే గుడివాడ నడ్డి రోడ్డులో శిరోమండనం చేయించుకుంటానన్నారు.

గుడివాడలో టిడిపి తరఫున తిరిగి రావి వెంకటేశ్వరరావు పోటీచేస్తా రన్నారు. ఆయనపై తిరిగి పోటీ చేసి గెలుపొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాధా రంగా మిత్రమండలి సభ్యులు, టిడిపి నాయకులు పట్టపు చిన్న, చీకటి శేషగిరిరావు, దేవాది నాగేశ్వరరావు, దారపురెడ్డి శేషు, తేనేల ఏడుకొండలు, వరుపుల వెంకట్రావు, బచ్చల నానాజీ, వంగలపూడి రమణ, ఈపూరి పెద్దిరాజులు, సిరిపల్లి చంద్రశేఖర్, దాసరి మహేష్, పెద్ది చందర్రావు, పెద్ది అర్జున్, వడ్లాని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షంతో రైతుల్లో ఆందోళన

ఆస్తమాపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: ఆస్తమా వ్యాధిపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని ప్రముఖ పల్మనాలజిస్టు డాక్టర్ ఎస్.వి. శివప్రసాద్ రెడ్డి అన్నారు. ప్రపంచ ఆస్తమా అవగాహనా మాసం సందర్భంగా నగరంలోని ఓ హోటల్‌లో అవగాహనా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ప్రపంచ ఆస్తమా దినోత్సవం సందర్భంగా ఆస్తమా కేర్ ఫర్ ఆల్ అనే నినాదంతో ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. నాణ్యమైన మందులను తెలియచేయడంతో పాటు ఆరోగ్యకరమైన సంరక్షణా వనరులను అందించం ద్వారా వ్యాధి తీవ్రతను తగ్గించవచ్చని తెలిపారు. అవగాహనా లోపం కారణ:గానే ఎక్కువగా ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఇన్‌హేలర్ థెరపీ ద్వారా కొంత వరకు వ్యాధి నివారణ తగ్గించవచ్చని తెలిపారు. అయితే చాలా మంది ఇన్‌హేలర్ వాడితే ఇబ్బందులు వస్తాయని అనుకుంటారని అది సరైనది కాదన్నారు. ఇన్‌హేలర్ ఆస్తమా నివారణకు తోడ్పడతుందన్నారు. స్లిపా యొక్క క్యాంపెయిన్ ద్వారా వివిధ అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు వైద్యులు పాల్గొన్నారు.

7న ఉమెన్ చెస్ సెలక్షన్ టోర్నమెంట్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: కృష్ణాజిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీన పోరంకిలోని గ్రీన్ స్కూల్ నందు కృష్ణాజిల్లా సీనియర్ ఉమెన్ చెస్ సెలక్షన్ టోర్నమెంట్ జరుగుతుందని అసోసియేషన్ సెక్రటరీ యస్.యం. ఫణికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. టోర్నమెంట్ అండర్-7, 9, 11, 13, 15 విభాగాలలో జరుగుతుందన్నారు. ఈటోర్నమెంట్‌లో ఎంపికైన మొదటి నలుగురు క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధిస్తారన్నారు. ఈనెల 17వ తేదీ నుండి 21వ తేదీ వరకు నగరంలో జరుగనున్న రాష్ట్రస్థాయి పోటీలలో కృష్ణాజిల్లా జట్టు తరపున పాల్గొంటారని తెలిపారు. అలాగే వివిధ కేటగిరిలలో విజేతలకు ప్రత్యేక బహుమతులు కూడా ఉంటాయని తెలిపారు. పోటీల్లో పాల్గొనాలనుకునే వారు ఈ నెల 7వ తేదీ ఉదయం 8.30 గంటల కల్లా తమ సొంత చెస్ బోర్డు తీసుకుని హాజరుకావాలన్నారు. ఇతర వివరాలకు 9700775220, 9247153387 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

'వి' ప్రత్యేక ఆఫర్లు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ప్రముఖ టెలికాం సర్వీస్ ప్రొవైడర్ 'వి' ప్రీపెయిడ్ వినియోగదారులకు విలువైన, వినోదంతోపాటు రోజువారి డేటాను అందిస్తున్నట్లు సంస్థ మార్కెటింగ్‌ప్రతినిధి రాజేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రెండు ఎంటర్‌టైన్‌మెంట్ లోడెడ్ నెలవారీ రీఛార్జిలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈప్లాన్‌లు ఒక నెల వాలిడిటీతో అపరిమిత కాల్స్, ప్రతిరోజూ 100 ఎస్ఎంఎస్‌లు, వోటీటీ ప్రయోజనం, 2 జీబీ రోజువారి డేటాను అందిస్తాయన్నారు. రూ.368 రీచార్జి, ప్రీపెయిడ్ వినియోగదారులకు టీవీ, మొబైల్‌లో సన్ నెక్ట్స్ ప్రీపెయిడ్ సబ్‌స్క్రిప్షన్లను అందిస్తున్నట్లు తెలిపారు. రూ.369 రీఛార్జితో రోజువారి 2 జిబి డేటాతో పాటు 100 ఎస్ఎంఎస్‌లతో పాటు ఇతర సౌకర్యాలను కల్పిస్తున్నామని తెలిపారు.

జగ్గయ్యపేటలో కల్లాల్లో ఆరబోసిన ధాన్యం

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్లలో మంగళవారం భారీ వర్షం కురిసింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలో పలు గ్రామాల్లో రహదారులు జలమయం అయ్యాయి. కంచికచర్ల-మధిర రహదారి పూర్తిగా ధ్వంసమై కోతకు గురైంది. స్థానిక నెహ్రూ సెంటర్ నుండి భావనా థియేటర్ సెంటర్ వరకు రోడ్డు పూర్తిగా నాలుగు అడుగుల మేర గోతులు పడ్డాయి. దీంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. మధిర వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనదారుడు అదుపుతప్పి మహిళతో సహా గుంతలో పడ్డాడు. ఆర్టీసీ బస్టాండ్ ఆవరణ తటాకంగా మారింది. **ప్రజాశక్తి-రెడ్డిగూడెం:** గత మూడు రోజులుగా మండలంలో కురుస్తున్న అకాల వర్షాల కారణంగా మామిడి, మొక్కజొన్న, దాళ్వా పంట రైతులు బెంబేలెత్తిపోతున్నారు. కోసి రాశులుగా పోసిన ధాన్యం తడిసిపోవడం, మామిడి కాయలు రాలిపోవడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, మామిడి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం.మాధవరెడ్డి కోరారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** మండలంలోని గత మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షానికి రైతులు బెంబేలు ఎత్తుతున్నారు. కల్లాల్లో ఉన్న మొక్కజొన్న, మిర్చి, ధాన్యం తడవకుండా పట్టాలు కప్పి పంటను కాపాడుకునే పనిలో ఉన్నారు. ఎండకాస్తు అప్పటికప్పుడే మబ్బులు పడుతూ వర్షాలు కురవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఎండ కాసే టైంలో తడిసిన పంటను ఆరబెడుతూ ఉండటం, మబ్బులు పట్టి వర్షం పడే సమయంలో మరలా ఆ పంటను ఒక చోట చేసి పట్టాలు కప్పి తడవకుండా కాపాడుకునే పనిలో ఉన్నారు. అసలే గిట్టుబాటు ధర లేక కౌలుకు తీసుకొని పంట పండిస్తూ పంట చేతి కంది అమ్ముకునే సమయంలో ఇలా అకాల వర్షాలు రావడం దారుణమని, తడిసిన పంటను సైతం ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయాలని నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని రైతులు వాపోతున్నారు. **ప్రజాశక్తి-నందిగామ:** నందిగామ మండలంలో మంగళవారం చిన్నపాటి చిరుజల్లుకే రోడ్లు బురదమయంగా మారాయి. నందిగామ నుంచి ముప్పాల వెళ్లే రహదారిపై నీరు ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పట్టణంలోని 16 వార్డులో కనకదుర్గ గుడి పక్కన ఖాళీ స్థలం చిన్నపాటి వర్షానికి చెరువును తలపిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికార పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు తమకు నచ్చిన ఏరియాలో గ్రావెల్ తో

నందిగామలో రోడ్లపై వర్షం నీరు

వేయించుకొని మెరక చేసుకున్నారు తప్ప ప్రజలకు అవసరమైన ప్రాంతాల్లో కనీసం చెంచాడు మట్టి కూడా వేయడం లేదని పట్టణ ప్రజలు అధికారులు తీరుపై విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అశోక్ నగర్‌లో మార్కెట్ యార్డ్ వెనకవైపు ఉన్న వీధుల్లో సైతం బురద నీరు పేరుకుపోయి నడవడానికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వర్షాలకు మొక్కజొన్న, మిర్చి, వేసంగి, వరి పంటలు తడిసిపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు . కల్లాలపై ఉన్న మిర్చి పంట తడిసి రంగు మారడంతో మిర్చి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కల్లాలపై పరదా పట్టాలు కప్పినప్పటికీ మిర్చి మొక్కజొన్న తదితరు పంటలు తడిసిపోవడంతో మిర్చి రైతులు ,మొక్కజొన్న రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. నందిగామ మండలంలో మొక్కజొన్న పంట సుమారు 200 ఎకరాల్లో ఈ ఏడాది సాగు చేయడం జరిగింది. మొక్కజొన్న పంట కాపుకు వచ్చి ఆరబెడుతున్న సమయంలోనే అకాల వర్షం వల్ల మొక్కజొన్న రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొక్కజొన్న కింటా మద్దతు ధర 1900 రూపాయల ఉండగా దళారులు 1600 మించి కొనడం లేదు. అకాల వర్షం వల్ల 1400 నుంచి 1500 నుంచి కొనకపోవడం వల్ల మొక్కజొన్న రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం నందిగామ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన మార్క్ పెడ్ కేంద్రం అలంకార ప్రాయంగానే దర్శనమిస్తుంది. అదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు కూడా మొక్కుబడిగానే పనిచేస్తున్నాయి. ధాన్యం రైతులకు ఇంతవరకు డబ్బులు రాకూడదు దాన్ని రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మిర్చి క్వింటా రూ.20 వేలు ఉండగా అకాల వర్షాల వల్ల దళారులు సిండికేట్‌గా మారి క్వింటా మిర్చి పది వేలకు మించి కొనడం లేదని మిర్చి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నందిగామ మండలంలో వేసంగి వరి పండించిన రైతులకు అకాల వర్షం తీవ్ర నష్టం కలిగించిందని పలువురు ధాన్యం రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి అకాల వర్షం వల్ల తడిసిన పంటలను మద్దతు ధర ప్రకారం కొనుగోలు చేయాలని రైతు సంఘం నాయకులు కర్రి వెంకటేశ్వరావు డిమాండ్ చేశారు. **ప్రజాశక్తి-వత్సవాయి:** గత మూడు రోజులుగా మండలంలో కురుస్తున్న అకాల వర్షాల కారణంగా మామిడి, మొక్కజొన్న, దాళ్వా పంట, మిర్చి వేసిన రైతులు బెంబేలెత్తిపోతున్నారు. కోసి రాశులుగా పోసిన ధాన్యం తడిసిపోవడం, మామిడి కాయలు రాలిపోవడం, మొక్కజొన్న తడిసిపోవడంతో రైతులు దిగాలు పడిపోయారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చిరుమామిళ్ల హనుమంతరావు కోరారు.

రైతు పండించిన ప్రతి గింజనూ కొనాలి

సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ

ప్రజాశక్తి-మైలవరం: రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని సీఎం జగన్ చెప్పిన మాటను నిలబెట్టుకోవాలని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు స్థానిక ఏఎంసీలో తడిసిన మొక్కజొన్న, ధాన్యాన్ని మంగళవారం సిపిఎం, రైతు సంఘం నాయకులు పరిశీలించారు. మొక్కజొన్న, ధాన్యాన్ని ఎంతవరకు కొంటున్నారని రైతులను అడిగి తెలుసుకున్నారు. 15 రోజుల నుండి ఏఎంసిలోనే ఉంటున్నామని, అధికారులు సరైన సమాధానం చెప్పడం లేదని, దళారుల ప్రమేయం ఎక్కువగా ఉందని పలువురు రైతులు నాయకులు వద్ద వాపోయారు. అనంతరం రైతులతో కలిసి ఏఎంసి వద్ద జాతీయ రహదారిపై నిరసన చేసేందుకు నాయకులు వెళ్తుండగా మైలవరం సిఐ మోహన్‌రెడ్డి తన సిబ్బందితో అడ్డుకున్నారు. పోలీసులకు, నాయకులకు గంటసేపు వాగ్వాదం జరిగింది. మొక్కజొన్న, ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, పత్తాలేని అధికారులు సమాధానం చెప్పాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డి.వి.కృష్ణ మాట్లాడుతూ రైతులు తెచ్చిన పంటను సకాలంలో కొనేవారు లేకపోవడంతో మొక్కజొన్న, ధాన్యం తడిచాయని, దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. రైతు పండించిన పంటకు రక్షణ కరువైందన్నారు. రైతులు తమ పంటలను తడవకుండా ఏఎంసిలో నిల్వ చేసుకునే అవకాశం ఉండగా దానికి విరుద్ధంగా ఐరన్‌ను నిల్వ ఉంచటం విడ్డూరంగా ఉందన్నారు. తక్షణమే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే ప్రతి గింజను కొనుగోలు చేయాలని, నష్టపోయిన రైతుకు న్యాయం జరగాలని కోరారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పివి ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతి గింజను ఆర్‌బికె ద్వారా కొనుగోలు చేస్తామని ఆర్భాటంగా చెప్పిన ప్రభుత్వం ఇంతవరకు ఒక్క గింజను కూడా కొనుగోలు చేయలేదన్నారు. ఆర్‌బికె అధికారులు, దళారులు కుమ్మక్కై కమీషన్ల కోసం రైతులను మోసం చేస్తున్నారన్నారు. దీంతో పెట్టిన పెట్టుబడులు రాక రైతులకు ఆత్మహత్యలే తప్ప మరో మార్గం లేదన్నారు. అనంతరం ఏఎంసి కార్యాలయం వద్దకు చేరుకొని అక్కడ సమాధానం చెప్పే అధికారులు లేకపోవడంతో ఉన్న సిబ్బందిని కూడా బయటికి పంపించి కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు వెంటనే రావాలని, ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. విషయాన్ని కలెక్టర్ ఢిల్లీరావు దష్టికి నాయకులు తీసుకెళ్లగా ఆయన స్పందించి వెంటనే మార్క్‌ఫెడ్ ఏడిఎం కిషోర్‌ను మైలవరం ఎఎంసి వద్దకు పంపించారు. సిపిఎం, రైతు సంఘం నాయకులతో మాట్లాడారు. తడిసిన ధాన్యాన్ని, మొక్కజొన్నను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే కొనుగోలు చేయాలని, రైతులందరికీ టార్ఫాలిన్ పట్టాలు ఇవ్వాలని, దళారులను ఏఎంసికి రాకుండా నిలువరించాలని, ఏఎంసిలో నిల్వ ఉంచిన ఐరన్ వెంటనే తీసేయాలని నాయకులు కోరారు. దీనిపై స్పందించిన ఎడియం నాలుగు రోజుల్లో రైతుల వద్ద ఉన్న ప్రతి గింజను కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎడియం ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి వజ్రాల వెంకటరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి రావూరి రమేష్‌బాబు, సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్, రైతు సంఘం నాయకులు ఇసాక్, నాగేశ్వరావు, శ్రీనివాస్‌రెడ్డి, సురేష్, మోహన్‌రావు, శేషయ్య పాల్గొన్నారు.

ఎడిఎంతో మాట్లాడుతున్న సిపిఎం, రైతు సంఘాల నాయకులు పీవీ ఆంజనేయులు, డివి.కృష్ణ

ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్‌ను సత్కరిస్తున్న కాపు నేతలు

కాపు కళ్యాణ మండపానికి రూ.25 లక్షలు మంజూరు : వంశీ

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్(గన్నవరం)

బాపులపాడు గ్రామంలో స్థానిక ఇంద్రానగర్ వద్ద నిర్మిస్తున్న శ్రీ కృష్ణదేవరాయ కాపు కళ్యాణ మండపం నిర్మాణానికి రాష్ట్రప్రభుత్వం రూ. 25 లక్షలు గ్రాంటు మంజూరుచేసిందని గన్నవరం శాసనసభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ వెల్లడించారు. త్వరితగతిన పూర్తి చేసేలా తనవంతు సహకారాన్ని అందజేస్తానని హామీ ఇచ్చారు. గతంలో స్థలాన్ని బాగు చేయటానికి మట్టి తోలటం కోసం రూ. 10 లక్షలు ఎమ్మెల్యే వంశీ తన సొంత నిధుల నుంచి కేటాయించారు. రాష్ట్ర నాటక రంగ డైరెక్టర్ నక్క గాంధీ ఆధ్వర్యంలో మండల కాపు సంఘం నాయకులు అందరూ మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలవేసి శాలువాతో సత్కరించి శాసనసభ్యుల వల్లభనేని వంశీ మోహన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యర్రంశెట్టి వెంకట రామాంజనేయులు, అల్లంశెట్టి శ్రీనివాసరావు, చోడే లక్ష్మణరావు, నూకల కృష్ణ బాలాజీ, వడ్డీ గిరి, తోట రమేష్, ముప్ప గిరి, సముద్రాల రాజబాబు, మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

రెండు నేత్రాలు దానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

గుడ్లవల్లేరు మండలానికి చెందిన ముత్తి శివశంకర్ (44) సోమవారం సాయంత్రం మృతిచెందారు. కుటుంబ సభ్యుల సహకారంతో గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో మంగళవారం అయన రెండు నేత్రాలను తాడిగడపలోని ఎల్.వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వారికి దానం చేసినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సింగంశెట్టి ఆదినారాయణ తెలిపారు. శివశంకర్‌కు భార్య, తల్లి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుమారుడు లేకపోవడంతో కుమార్తె అంతిమ సంస్కారాలు చేశారు. ఈ కార్యక్రమంలో ముప్పిడి శెట్టి శ్రీహరి, ఉమాశంకర్, పి.రవికుమార్, డి.రామకృష్ణ, పంద్రాజు శ్రీను, పుల్లేటి పాపారావు, విన్నకోట శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేత్రాలను సేకరిస్తున్న డాక్టర్

అర్హులందరికీ ఉద్యోగం ఇవ్వకపోతే ఉద్యమం

1998 డిఎస్‌సి పోరాట సాధన కమిటీ హెచ్చరిక

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

1998 డీఎస్సీలో అర్హత సాధించిన ప్రతి ఒక్కరికీ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ డీఎస్సీ పోస్టుల సాధన పోరాట కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 98 డీఎస్సీ అభ్యర్థుల ఎంపికలో రిజర్వేషన్లు పాటించకపోవడం వల్ల ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. అర్హత సాధించిన తామంతా ఇప్పటివరకు ఎంతో ఆశగా ఎదురు చూశానని అయితే ప్రభుత్వ నిర్ణయం తమకెంతో ఎంతో నష్టం చేసిందన్నారు. ప్రభుత్వం పునరాలోచన చేసి అర్హత సాధించి సర్టిఫికెట్ల పరిశీలన చేసిన అభ్యర్థులందరికీ ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ధర్నాకు సంఘీభావం తెలిపిన కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ నటరాజ్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ప్రకారం ఉద్యోగాల నియామకాల్లో రిజర్వేషన్ ప్రక్రియ పక్కాగా అమలు చేయాల్సి ఉన్నప్పటికీ డీఎస్సీ అభ్యర్థుల నియామకాల్లో ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడిందన్నారు. అభ్యర్థులు ధైర్యంగా తమ పోరాటాన్ని కొనసాగించాలని కోరారు. డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ,యుటిఎఫ్, సిఐటియు, ఇలాంటి ఎన్నో సంఘాలు వీరి పోరాడడానికి మద్దతునిస్తున్నాయన్నారు. పోరాటం ఉధతం చేసి ప్రభుత్వం ఖచ్చితంగా దిగొస్తుందన్నారు. కె వి పి ఎస్ కష్ణా జిల్లా అధ్యక్షులు సి హెచ్ రాజేష్ మాట్లాడుతూ సామాజిక న్యాయం అంటే నలుగురు ఐదుగురికి మంత్రి పదవి ఇచ్చి కూర్చోబెట్టడం కాదన్నారు. ఉద్యోగ నియామకాల్లో సామాజిక న్యాయం పాటించలేదో చెప్పాలన్నారు. ఈ ధర్నాలో పోరాట కమిటీ నాయకులు ఎం.జీవన్, ప్రకాష్, ఎస్ విజయ్ కుమార్,బి.శ్రీనివాసరావు, నాన్సీ,రజిని, మేరీ, పలువురు అభ్యర్థులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న డిఎస్‌సి అభ్యర్థులు

మెగా హౌసింగ్ మేళా నిర్వహించాలి : జెసి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లా లో నవరత్నాలు - పేదలందరికి ఇళ్ల పథకం క్రింద జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలు వేగవంతం చేసేందుకు హౌసింగ్ మేళా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ అధికారులను ఆదేశించారు. మంగవారం జాయింట్ కలెక్టర్ మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి గృహ నిర్మాణం రీసర్వే, స్పందన, జగనన్నకు చెబుదాం గ్రీవెన్స్ పై సమీక్షించారు. రీ సర్వేకు సంబంధించి సరిహద్దురాళ్ళ ఏర్పాటు అంశంపై మండలాల వారీగా జెసి సమీక్షించారు. రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో రాబోయే 10 రోజుల్లో సరిహద్దు రాళ్ళ అంశంపై దృష్టి సారించాలన్నారు. గృహ నిర్మాణాలకు ఇదే అనుకూల సమయమన్నారు. గృహాలు వేగంగా నిర్మించుకోవటానికి కార్మికశాఖ అధికారులు, మేస్త్రీ సంఘాలు, గృహనిర్మాణాల శాఖ డిఈలు, ఎఈలు ఎపిఎంలతో ఎంపిడివో సమావేశం నిర్వహించి బల్క్ నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మేస్త్రీలతో అనుసంధానమై గృహ నిర్మాణాలు ప్రారంభించాలన్నారు. గృహనిర్మాణ ప్రగతిలో ఏ అధికారి చివరి స్థానంలో ఉండొద్దని సూచించారు. మల్టీఫర్పస్ ఫెసిలిటేషన్ సెంటర్లు (గొడౌన్సు) మూడో దశలో జిల్లాకు 88 కేటాయించగా వాటిలో 28 చోట్ల అవసరమైన భూమి గుర్తించామన్నారు. మిగతా పెండింగ్ పూర్తి చేయాలన్నారు. జగనన్న పాలవెల్లువలో బాపులపాడు మండలంలో ఇప్పటిదాకా 16 ఆటోమెటిక్ మిల్క్ కూలింగ్ యూనిట్స్ ఏర్పాటు చేశామన్నారు. తొలుత డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు రెవెన్యూ అంశాలపై స్పందన గ్రీవెన్సుపై సమీక్షించారు. ఈ నెల 19న గుడివాడలో ముఖ్యమంత్రి టిడ్కో గృహాల ప్రారంభ కార్యక్రమం, 22న మచిలీపట్నం పోర్టు ప్రారంభ కార్యక్రమాలు ఉన్నాయన్నారు. ఈ నెల 12 నుంచి అధికారులెవ్వరూ సెలవుల్లోకి వెళ్లరాదని సూచించారు. ఈ వీడియోకాన్ఫరెన్సులో ఎడి సర్వే గోపాలరాజ్, కె.ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటి కలెక్టర్ బి.శివనారాయణ రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ ట్రైనీ చైతన్య, జిల్లా వ్యవసాధికారి విజయభారతి, డిఆర్ డిఎ పిడి పీఎస్ఆర్ ప్రసాద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జెసి అపరాజితసింగ్

బాధిత రైతులను ఆదుకోవాలి : రైతు సంఘం

ప్రజాశక్తి-బంటుమిల్లి,కృత్తివెన్ను

ఇటీవల కురిసిన అకాల భారీ వర్షాలకు కృష్ణాజిల్లాలోని ఉయ్యూరు ,పెనమలూరు, కంకిపాడు, పమిడిముక్కల, తోట్లవల్లూరు, గన్నవరం, కోడూరు తదితర మండలాల్లో మొక్కజొన్న, జొన్న,పసుపు, వరి పంటలు నీటి మునిగి, నేలకొరిగి ఆయా ప్రాంతాల్లో భారీగ దెబ్బతిన్నాయని ఎపి రైతుసంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తంచేశారు. బంటుమిల్లిలోని సంఘ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నష్టం అంచనాలను క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం సేకరించి బాధిత రైతులకు తక్షణమే పరిహారం వచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. రంగుమారిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కోరారు. వాణిజ్య పంటలకు కూడా తీవ్ర నష్టం వాటిల్లిందనీ, బాధిత రైతులను పూర్తిస్థాయిలో ఆదుకోవాలని కోరారు. బుధవారం ఉదయం 10 గంటలకు గుంటూరు జిల్లా దుగ్గిరాలలో బోస్ బొమ్మ సెంటర్ సమీపంలో ఉన్న పసుపు వర్తక సంఘం భవన్‌లో పసుపు రైతుల రాష్ట్ర సదస్సు జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం మండల కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్‌సీనియర్ నాయకులు సుజ్ఞానం జనార్ధనరావు, సమ్మెట నాంచారయ్య, కంఠంనేని మురళి, డొక్కు నాగేశ్వరావు తదితర రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గౌరిశెట్టి

వైభవంగా స్వామివారి కళ్యాణం

ప్రజాశక్తి-కోడూరు

కోడూరు మండల పరిధిలోని లింగారెడ్డిపాలెం గ్రామంలోని శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత గోకర్ణేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని సోమవారం రాత్రి దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహించారు. కొత్తలంక జగన్నాధ శర్మదంపతులు స్వామివారి కల్యాణ కర్తలుగా వ్యవహరించారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య స్వామివారి కల్యాణ కార్యక్రమాన్నివైభోవోపేతంగా నిర్వహించారు. కళ్యాణాన్ని తిలకించడానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి సిహెచ్ సుధాకరరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అద్దంకి వేణుగోపాలరావు,బడే సూర్యనారాయణ,యర్రంశెట్టి దామోదర్

రావు చిట్టిప్రోలు సుబ్రహ్మణ్యేశ్వర రావు, దాసరి వెంకటకష్ణారావు, తోపాటు దేవాదాయ శాఖ సిబ్బంది ప్రసాద్, దామర్లఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

బుద్ధవరం గ్రామాభివృద్ధికి ప్రాధాన్యత : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-గన్నవరం

అభివృద్ధిలో బుద్ధవరం పంచాయతీకి ప్రాధాన్యత ఇస్తానని గన్నవరం ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ తెలిపారు. మంగళవారం బుద్ధవరం పంచాయతీ పరిధిలోని రాజీవ్ కాలనీ నుండి ఎస్‌టిబిఎల్ గృహ సముదాయం, శ్రీ మల్లికార్జున స్కూల్ మీరుగా మెయిన్ రోడ్డు వరకు రూ. 70 లక్షలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు, సీసీ డ్రెయిన్ పనులకు స్థానికులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ సెయింట్ జాన్స్ స్కూల్‌లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న ఉయ్యూరు సంజన అనే విద్యార్థినీ తను కాలేజ్‌కి వెళ్ళే రహదారి అంత గుంతలు మయంగా ఉండి ఇబ్బందులు పడుతున్నామని తనకు వాట్సాప్ మెసేజ్ పెట్టినట్లు తెలిపారు. ఒక విద్యార్థిని ఎమ్మెల్యే మొబైల్ నెంబర్ ఎలాగోలా సంపాదించి తన బాధ వెల్లడి చేసిందని చెప్పారు. ఇది తన బాధే కాదు కొన్ని వందల కుటుంబాలు రోజు పడుతున్న బాధ అని ఆమె పేర్కొందని వివరించారు. దీనిపై వెంటనే స్పందించి బుద్ధవరం పంచాయతీలోని శ్రీ మల్లికార్జున స్కూల్ - రాజీవ్ నగర్ రోడ్డు నిర్మాణం చేయాలని తలంచినట్లు తెలిపారు రూ. 70 లక్షలతో డ్రైనేజీ, సి.సి. రోడ్డు నిర్మాణం కి శంకుస్థాపన చేసినట్లు ఆయన వివరించారు. ఇందులో ప్రజల భాగస్వామ్యం కూడా ఉండాలన్నారు. 3 నెలలు లోగా నిర్మాణం పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. బుద్ధవరం సర్పంచ్ బడుగు బాలమ్మ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఉన్న సమస్యపై ఒక్క ఫోన్ కాల్‌తో స్పందించిన వంశీ కి ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న సంజన అనే విద్యార్థిని కూడా వంశీకి ప్రత్యేకంగా అభినందనలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనగాని రవి,జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి గౌసాని,ఉప సర్పంచ్ బసవరావు, మాజీ వైస్ ఎంపీపీ గొంది

అభివృద్ధి పనుల ప్రారంభంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీమోహన్

రోజు వేతనం రూ.600 ఇవ్వాలి

ప్రజాశక్తి-ఉంగుటూరు

ఉపాధి కూలీలకు రోజు వారీ వేతనం రూ. 600 వచ్చేలా చూడాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు అజ్మీర వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఉంగుటూరు మండలం వెన్నూతల గ్రామంలో ఉపాధి కూలీలతో ఆయన మాట్లాడారు. వేసవిలో 200 రోజులు పని రోజులుగా చూపించాలన్నారు. పనిచేసే చోట మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అజ్మీరా వెంకటేశ్వరరావు

కేంద్రం విధానాలతో కార్మికుల బతుకులు దుర్భరం

సిఐటియు కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి మాదల

పోరంకిలో జరిగిన సభలో మాట్లాడుతున్న సిఐటియు కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి మాదల వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి యు.త్రిమూర్తులు

ప్రజాశక్తి - పెనమలూరు : కేంద్ర ప్రభుత్వ విధానాలతో కార్మికుల జీవన స్థితిగతులు దిగజారాయని సిఐటియు కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి మాదల వెంకటేశ్వరరావు అన్నారు. మే డే సందర్భంగా పెనమలూరు మండలం పోరంకి సెంటర్ నుండి మున్సిపల్, ఆటో కార్మికులు, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, మధ్యాహ్నం భోజన పథకం కార్మికులు, స్కూల్ స్వీపర్లు సోమవారం రాత్రి పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం తాడిగడప సెంటర్లో సిఐటియు పెనమలూరు మండల అధ్యక్షులు యలవర్తి లక్ష్మీ ప్రసన్న అధ్యక్షతన సభ జరిగింది. ఈ సభలో మాదల వెంకటేశ్వరావు మాట్లాడుతూ కార్మికులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా కేంద్రం మార్పుచేసిందని విమర్శించారు. ప్రభుత్వం ప్రతి కార్మికుడికి రూ.26 వేల కనీస వేతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు నుండి పథకాలేమీ అమలు కావడంలేదన్నారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఎన్నిసార్లు ప్రభుత్వానికి అర్జీలు ఇచ్చినా ఫలితం లేకుండా పోయిందన్నారు. గ్రామాల్లో ఉపాధి హామీ చట్టాన్ని 200 రోజులు అమలు చేయాలని, రూ.600 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేసినా ప్రభుత్వం స్పందించడంలేదని విమర్శించారు. ఈకార్యక్రమంలో సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కిలారు ప్రసాద్ బుడ్డయ్య, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి జి.ఖాసీం, వైఎస్ఆర్ తాడిగడప మున్సిపల్ కార్మికుల సంఘం అధ్యక్షురాలు వై.సరళ, కొండలు, సిఐటియు మండల నాయకులు ఎస్‌కె.మస్తాన్‌వలి, ఆర్‌టిసి పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు అమరయ్య శాస్త్రి, పిఎన్ఎం మండల కార్యదర్శి షేక్ ఖాసీం తదితరులు మాట్లాడారు.

యనమలకుదురులో మేడే వేడుకలు

మేడే సందర్భంగా పెనమలూరు మండలం యనమనకుదురులోని తొమ్మిది సెంటర్లలో పతాకావిష్కరణలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సిఐటియు నాయకులు షేక్ ఖాసిం, వైఎస్ఆర్ తాడిగడప మున్సిపల్ నాయకులు, సిపిఎం యనమకుదురు శాఖ కార్యదర్శి సీతా మాధవ, షేక్ ఇబ్రహీం, ఎస్‌కె.బాబు, పల్లా పాపారావు, వాటపల్లి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

యనమలకుదురులో జరిగిన మేడే వేడుకల్లో నేతలు ఖాసీం తదితరులు

మున్సిపల్ కార్మికులు, సిపిఎం, సిఐటియు నేతలపై అక్రమ కేసు కొట్టివేత

ప్రజాశక్తి - విజయవాడ : మున్సిపల్ కార్మికులు, సిపిఎం, సిఐటియు నేతలపై పెట్టిన అక్రమ కేసును న్యాయస్థానం కొట్టివేసింది. 2016లో అప్పటి టిడిపి ప్రభుత్వ హయాంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా వేతనాలు పెంచాలని, కాంట్రాక్టీకరణకోసం జారీ చేసిన జీవో నెంబర్ 279 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విజయవాడలో నిర్వహించిన ఆందోళనలో పాల్గొన్న కార్మికులను, వారికి అండగా ఉన్న సిఐటియు, సిపిఎం నాయకులను పోలీసులు అరెస్టు చేసి తప్పుడు కేసులు బనాయించారు. దీనిపై ఏడేళ్లుగా యూనియన్ అండతో కార్మికులు న్యాయపోరాటం చేశారు. ఈఏడేళ్ల కాలంలో ఆకుల లక్ష్మి, మరో కార్మికురాలు మరణించారు. కొందరు రిటైరయ్యారు. ఈ నేపథ్యంలో విజయవాడ ఒకటవ స్పెషల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు అప్పటి ప్రభుత్వం పెట్టిన కేసులను కొట్టి వేస్తూ తీర్పు చెప్పింది. ఈసందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన హక్కుల కోసం పోరాడుతుంటే నిర్బంధాలతో, తప్పుడు కేసులతో ఏళ్ల తరబడి వేధించడం అన్యాయమన్నారున. ప్రభుత్వాలు మారినా కార్మికులపై పెట్టిన తప్పుడు కేసులను ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేయకుండా మరింతగా నిర్బంధాలను అమలు చేస్తూ అక్రమ కేసుల బనాయిస్తోందని విమర్శించారు. వైసిపి ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసగిస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల ఉద్యమాల సందర్భంగా అనేక కేసులు బనాయించిందన్నారు. నిర్బంధాలు, అక్రమ కేసులతో కార్మిక ఉద్యమాలను, హక్కులను హరించాలనుకోవడం అవివేకమన్నారు. ఈ పోరాటానికి న్యాయపరంగా అండగా నిలిచిన న్యాయవాదులకు ఈ సందర్భంగా కార్మికుల తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కేసులో సిపిఎం రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబురావు, ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు, సిఐటియు రాష్ట్ర నాయకులు ముజఫర్ అహ్మద్, సిపిఎం ఫ్లోర్ లీడర్ బి.సత్యబాబు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.డేవిడ్, నగర ఉపాధ్యక్షులు వి.సాంబశివరావు. తిరుపతమ్మ, సీనియర్ నాయకులు సింగంపల్లి ఎల్లారావు, మార్తమ్మ, విజయలక్ష్మి తదితరులు ఉన్నారు. వీరందరిపై పెట్టిన కేసును న్యాయస్థానం కొట్టివేసి వారిని నిర్దోషులుగా తీర్పు నిచ్చింది.

మొదటి పేజీ తరువాయి

కుండపోత

నందిగామలో 4.2, మైలవరంలో 4.2, ఏకొండూరులో 3, వత్సవాయిలో 1, జగ్గయ్యపేటలో 0.8 మిమీ చొప్పున వర్షపాతం నమోదైంది. విజయవాడలో ఉదయం నుంచి సాయంత్రం వరకు వర్షం కురుస్తూనే ఉంది. ఉదయం 11 గంటల నుంచి ప్రారంభమైన వర్షం దాదాపు గంటపాటు ఏకధాటిగా కురిసింది. కొద్దిసేపు ఆగిన వర్షం మళ్లీ గంటపాటు భారీ వర్షం కురిసింది. మళ్లీ మధ్యాహ్నం ఒంటి గంటకు ప్రారంభమైన వర్షం మరో గంటసేపు ఏకధాటికగా కురిసింది. దీంతో నగరంలోని పలు లోతట్టు ప్రాంతాలు, ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. ముఖ్యంగా వన్‌టౌన్, అజిత్ సింగ్ నగర్, గవర్నర్‌పేట, భవానీపురం, చిట్టి నగర్, పంజాసెంటర్, సత్యనారాయణపురం, కష్ణలంక, మొగల్రాజపురం, యనమలకుదురు, లబ్బీపేట, వాంబే కాలనీ, మధుర నగర్, గుణదల, పటమట, బెంజిసర్కిల్, రామవరప్పాడు జంక్షన్ తదితర ప్రాంతాల్లో పెద్దఎత్తున రోడ్లపైనే నీరు నిలిచిపోయింది. దీంతో పలు చోట్ల ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారింది. వాహనదారులు, పాదాచారులు ఇబ్బందులు పడ్డారు. పిఎన్‌బిఎస్ పక్కన, తుమ్మలపల్లి కళాక్షేత్రం సమీపంలోని అండర్ బ్రిడ్జిల్లో పెద్దఎత్తున నీరు చేరిపోయింది. స్క్రూ బ్రిజ్జి సమీపంలోని పూర్ణచంద్రనగర్, గీతానగర్ వంటి పలు ప్రాంతాల్లో అండర్ డ్రైనేజీ వ్యవస్థ సరిగా పని చేయకపోవడంతో మ్యాన్ హోల్స్ నుంచి మురుగు నీరు పొంగిపొర్లింది. సీతారామపురం ప్రాంతంలో చెట్లు నేలకొరిగాయి. బీసెంట్ రోడ్డు కాల్వను తలపించింది. మోకాళ్ల లోతు నీళ్లు నిలిచిపోయాయి. దీంతో హాకర్ల వ్యాపారం అస్తవ్యస్తంగా మారింది. నగరంలో స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల వర్షం కురిసిన ప్రతిసారి ఇలాంటి సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తోందని నగర ప్రజలు విమర్శిస్తున్నారు.

కృష్ణాజిల్లాలో 140.4 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదు

కృష్ణాజిల్లాలో సోమవారం ఉదయం 8.30 నుంచి మంగళవారం ఉదయం 8.30 గంటల వరకు కృష్ణాజిల్లాలోని 19 మండలాల్లో 140.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. సగటున ఒక్కో మండలంలో 5.6 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. ఘంటసాల మండలంలో అత్యధికంగా 18.8 మిల్లీమీటర్లు, గూడూరులో 18.6, కోడూరులో 16.8, బంటుమిల్లిలో 16.4, గుడ్లవల్లేరులో 15.2, కృత్తివెన్నులో 12, పెడనలో 9, మచిలీపట్నంలో 6.2, పామర్రు 4.8, ఉంగుటూరు 4.2, బాపులపాడు 3.8, చల్లపల్లి, గుడివాడ మండలాల్లో 2.8 మిల్లీ మీటర్లు, అవనిగడ్డ 2.2, నందివాడ 2.2, మోపిదేవి 1.4, పమిడిముక్కల 1.2, పెదపారుపూడిలో 0.6, మొవ్వలో 0.4 మిల్లీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

అన్నారు. సిపిఐ, రైతు సంఘాల ప్రతినిధి బృందం కృష్ణాజిల్లా పెనమలూరు మండలం పెదపులిపాక గ్రామంలో మంగళవారం పర్యటించి అకాల వర్షాలతో పంట దెబ్బతిన్న పొలాలను పరిశీలించింది. పంట నష్టపోయిన రైతులను పరామర్శించి, నష్ట వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులతో కలిసి పొలాల్లోకి వెళ్లి కల్లాలలో ఉండిపోయిన వండిన పసుపు, ఈదురుగాలలకు వంగిపోయి పూర్తిగా తడిసిన మొక్కజొన్న, తెల్లజొన్న పంటలను పరిశీలించారు. అక్కడ పనిచేస్తున్న కూలీలతో మాట్లాడారు. అనంతరం రామకృష్ణ విలేకర్లతో మాట్లాడుతూ పసుపు పంటకు ఎకరానికి లక్ష రూపాయలు, మొక్కజొన్న పంటకు ఎకరానికి రూ.40 వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎపి రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ మాట్లాడుతూ వరి కోతలు, మినుము నూర్పిడులు, దాళ్వా కోతల సమయంలో అకాల వర్షాలు పడి రైతులు కోలుకోలేని స్థితిలో ఉన్నారని తెలిపారు. టమాట, ఉల్లి వంటి ఏ పంటకూ గిట్టుబాటు ధర లేకుండా పోయిందన్నారు.

ఇదీ బీసెంట్ రోడ్డు దుస్థితి

ప్రజాశక్తి - విజయవాడ : ఎంతో గొప్పగా చెప్పుకునే విజయవాడ బీసెంట్ రోడ్డు చిన్నపాటి వర్షాలకే జలమయం అవుతోంది. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో బీసెంట్ రోడ్డు అస్తవ్యస్తంగా మారుతోంది. మంగళవారం కురిసిన భారీ వర్షానికి చిరువ్యాపారులు అష్టకష్టాలను ఎదుర్కొన్నారు. వందల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి మురుగు కాల్వలు నిర్మించినా ప్రయోజనం లేకపోవడంతో వారి వ్యాపారాలు దెబ్బతింటున్నాయి. ప్రజలు కష్టాల పాలవుతున్నారు. విజయవాడ నగర పాలక సంస్థ పాలకవర్గం పన్నుల వసూళ్లు తప్ప , సౌకర్యాలు కల్పనపై దష్టి సారించడంలేదు. ఎన్నికైన ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదు. డ్రైనేజీ మురుగునీరు రోడ్లపో పొంగిపొర్లుతోంది. దీంతో ప్రజలు నడవలేని దుస్థితి నెలకొంది. వ్యాపారాలు దెబ్బతింటున్నాయి. చిరు వ్యాపారుల సామాగ్రి దెబ్బతిని అన్ని విధాలా నష్టపోతున్నారు. దీంతో సోమవారం వర్షంలోనే సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో చిరు వ్యాపారులతో కలిసి నిరసన తెలిపారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, సిపిఎం, సిఐటియు నేతలు కే.దుర్గారావు, టి. ప్రవీణ్ ఎం.బాబురావు, బి లక్ష్మణ పాల్గొన్నారు.

రిలే దీక్షల పోస్టర్ ఆవిష్కరణ

విజయవాడ అర్బన్ : విజయవాడ పటమట ఈ సేవ కేంద్రం వద్ద జరిగిన మేడే వేడుకల్లో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి పిల్లి నరసింహారావు పాల్గొన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పరిరక్షణకు, పెండింగ్ క్లైములను పరిష్కరించుకునేందుకు ఈనెల 9,10,11 తేదీల్లో చేపట్టిన రిలే నిరాహార దీక్షల పోస్టర్‌ను ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు నగర అధ్యక్షులు వి.బి.రాజు, నాయకులు హరికష్ణ, చీపురుపల్లి సింహాచలం, శివ, మధు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, FAIYAZ AHMED (Old Name), S/o. Mohammed Farooq Udyawar, Resident of Plot No.1, 1st Floor, Brundavan Plot, Venkateswara Rao Street, Near Brundavan Colony, Vijaywada-520010, NTR District, Andhra Pradesh. My Name has been changed to **FAIYAZ AHMED UDYAWAR (New Name)** Hereafter my name is known as **FAIYAZ AHMED UDYAWAR.**

IN THE COURT OF THE HON□BLE XI ADDL. DISTRICT JUDGE, KRISHNA AT GUDIVADA
I.A. 438/2023 IN I.A. 1283/2019 IN O.S. 93/2014

Between :
The Panchayat Secretary, Allapuram Gram Panchayat, ... Petitioner / 9th Defendant
and
Katta Baby Sarojini & others
... Respondents/ Defendants

To, 11th Respondent :
Sri Aditya Infra Housing India Pvt. Ltd., Vijayawada, Rep. by its Managing Director, Sri Machineni Koteswara Rao, S/o Venkata Ratnam, Hindu aged about 43 years, Business, R/o D.No. 48-4-15A, Ashok Gardens, Gunadala, Vijayawada, Vijayawada Jr CJC

పై నెంబరు IA 1283/2019 in O.S. 93/2014 నందు 11వ రెస్పాండెంట్‌కు నోటీసు అమలు నిమిత్తం ది. 11-5-2023నాడు వాయిదా అయివున్నది. సదరు తేదీనాడు 11వ రెస్పాండెంట్ పై కోర్టువారి ఎదుట ఆ రోజు ఉదయం 10.30 గం.లకు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరయి తన ఆక్షేపణలు తెలియజేసుకొన వలెను. లేనిచో పై నెంబరు ఐ.ఎ. మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదాతేది : 11-5-2023

ఇట్లు
కె.మురళి,
అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్,
XI A.D.J. Court, Gudivada
ఫోన్ : 9440117659, 8523850777

మహారాజశ్రీ కర్నూలు రెండవ అదనపు జిల్లా జడ్జి కోర్టు అట్ ఆదోని
యం. వి. ఓ. పి నెం.22/2022

మాల సురేంద్రమ్మ వగైరా. ...అర్జీదారులు
-ఎదురి-
యం/యస్. ప్రైమ్ మూవర్ మొబిలిటీ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ వగైరా. ...రెస్పాండెంట్లు

రెండవ రెస్పాండెంటుకు నోటీసులు

రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ రిప్రెసెంటెడ్ బై ఇట్స్ డివిజనల్ మేనేజర్, డోర్. నెం.40-1-21/8, మూడవ అంతస్తు, సూర్య టవర్స్, ఎం.జి రోడ్, లబ్బీపేట, విజయవాడ- 520010

పై నంబరు యం. వి. ఓ. పి లో మాల పెద్ద రంగన్న అలియాస్ మాల రంగన్న రోడ్డు ప్రమాదంలో చనిపోయినందున అతనికి నష్టపరిహారము రూ.20,00,000/- లక్షలు ఇందుపైన ప్రమాదం జరిగిన రోజు నుండి 18% ప్రకారము వడ్డీతో మరియు కోర్టు ఖర్చులు ఇప్పించమని కోరుతూ పైకోర్టులో అర్జీ దాఖలు చేసినారు. ఇందులో రెండవ రెస్పాండెంట్ అయిన నీకు ఆక్షేపణ ఉన్న తేదీ 18-05- 2023వ తేదీ పగలు 10:30 గంటలకు వాయిదా ఉన్నది. పై తేదీ నాడు మీరు గాని మీ తరపు వకీలు గానీ పైకోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పై కేసును విచారించి తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 18-05-2023

ఇ. శ్రీనివాసరెడ్డి,
బి.రంగస్వామి,
అర్జీదారుల పరం న్యాయవాదులు, కర్నూలు.

IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE; CITY CIVIL COURT AT HYDERABAD.
O.S.No.110 of 2021

Between:
Union Bank of India,
[A Govt. of India undertaking]
[formerly]Andra Bank
rep.by Manager, Credit Card Division
Head Office, Koti, Sultan Bazar, Hyderabad.
...Plaintiff.

AND

Smt. Susikonda Vijayalakshmi,
W/o, Mr. S.Nages Rao
Aged about 34yrs, Occ: Business
Block no.3, Plot no.11, New MIG,
H.B.Colony, Bhavanipuram, Vijayawada.
...Defendant

Whereas the above named Plaintiff has filed the above suit O.S.No 110 of 2021 on the file of Hon'ble V Junior Civil Judge, City Civil Court, Hyderabad against you for recovery of due amount of Rs. 4,09,180.04 to your credit card ending with no -6003. You are therefore directed to appear in person or through Advocate on 27.7.23 at 10.30a.m. to answer the suit, failing which the suit will be decided exparte. Take notice accordingly.

[AS PER THE COURT ORDER]

M.V.NAGARAJ
V.V.S.ANNARAM
Counsel for Plaintiffs.
H.No. 1-1-336/18,
Chikkadapalli,Hyderabad.
Cell:98496-66587

హక్కుల పరిరక్షణకు ఐక్య ఉద్యమాలు : సిఐటియు

మొవ్వ మండలంలో

పమిడిముక్కల మండలంలో

గుడ్లవల్లేరు మండలంలో

మచిలీపట్నం మండలంలో

ప్రజాశక్తి-యంత్రాంగం

కార్మికుల హక్కులను కాలరాస్తోన్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ, కార్మిక నియంతృత్వ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రతిఒక్కరూ ఉద్యమాల్లో పాల్గొనాలని నాయకులు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకల్లో భాగంగా మేడే పతాకాలను నాయకులు ఆవిష్కరించారు. హక్కుల కోసం ఐక్య ఉద్యమాల్లో పాల్గొనాలని కోరారు.

మొవ్వ : అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు మొవ్వ మండలంలో గ్రామగ్రామానా పండుగలా నిర్వహించారు. సోమవారం మేడే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు, శ్రామికులు రెట్టించిన ఉత్సాహంతో అరుణపతాకాలను ఆవిష్కరించి శ్రామిక జన పండుగను ఆహ్లాదకర వాతావరణంలో జరుపుకున్నారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణ రావు,మండల నాయకులు కే.రాజశేఖర్ ల పర్యవేక్షణలో కార్మిక, కర్షక ,శ్రామిక వర్గాల నుండి హాజరైన ప్రతినిధులు వివిధ ప్రదేశాలలో ఎర్రజెండా లను ఆవిష్కరణలు చేశారు. ఆటో, భవన నిర్మాణ కార్మికులు, సంఘటిత, అసంఘిత రంగ కార్మికులు పాల్గొన్నారు. **పమిడిముక్కల** : భవన నిర్మాణ రంగం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఖాన్ రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. పమిడిముక్కల మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన మేడే వేడుకల్లో ప్రజా సంఘాలనాయకులు కోసూరు శివ నాగేంద్రం, కొల్లి వెంకట్రామయ్య, బొల్లా వేణు, బంజల రవీంద్ర, రామారావు తదితరులు పాల్గొన్నారు. **మచిలీపట్నం రూరల్ :** మచిలీపట్నం మండలం లోని చిన్నాపురం,తాళ్లపాలెం పి హెచ్ సెంటర్లలో మే డే వేడుకల్లో భాగంగా మంగళవారం సిఐటియు జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా సి ఐ టి యు మండల కార్యదర్శి సీ హెచ్ జయరావు మాట్లాడారు. కార్మిక పోరాటాలను అధికార కేంద్ర ప్రభుత్వం అణచివేస్తోందన్నారు. కార్మికులంతా తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని పిలపునిచ్చారు.చిన్నాపురం లో ఆశా వర్కర్ యూనియన్ అధ్యక్షురాలు సలోమి, తాళ్లపాలెం పి హెచ్ సెంటర్‌లో సిఐటియు నగర కమిటీ ఉపాధ్యక్షురాలు కృపాజయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఆశా ఉద్యోగులపై వేధింపులు ఆపాలి

గుడ్లవల్లేరు : పనిభారంతో పాటుగా పనిగంటలు పెంచేసి ఆశా ఉద్యోగులపై అధికార యంత్రాంగం వేధింపులకు గురిచేయటాన్ని ఆపాలని సిపిఎం నాయకులు బివి శ్రీనివాసరావు రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశ డే సందర్భంగా గుడ్లవల్లేరు పిహెచ్‌సి మంగళవారం మేడేలో భాగంగా జండా ఆవిష్కరణ చేశారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ 8 గంటలకుగాను 10 నుంచి 12 గంటలకు పెంచటానికి పాలక వర్గాలు ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. సిఐటియు మండల అధ్యక్షురాలు సీహెచ్ చందన లక్ష్మీ మాట్లాడుతూ ఇటీవల ఆశ కార్యకర్తలపై రాజకీయ వేధింపులు ఎక్కువయ్యాయన్నారు. వాటిని ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలనీ, ఉద్యోగ విరమణ చేసిన వారికి రూ.10 వేలు పింఛను, గ్రాట్యుటీ,పిఎఫ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ నాయకులు సీహెచ్.లత,కె.జ్యోతి, తులసి, వి.వజ్రలత, పి.సుధ, సీహెచ్.లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. **గుడివాడ :** బేతవోలు అర్బన్ హెల్త్ సెంటర్ లో మంగళవారం మే డే సందర్భంగా సీఐటీయూ జెండాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐద్వా కార్యదర్శి పి రజిని మాట్లాడుతూ ఆశ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కార్మికులందరూ ఐక్యంగా ఉండాలన్నారు. కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణకుమారి, విజయ, అన్నామణి, ఝాన్సీ రాణి, మాధవి, విజయ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ మండలంలో

ఇళ్ల నిర్మాణాలను వేగంగా చేపట్టాలి

ప్రజాశక్తి-బంటుమిల్లి

నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా వైఎస్ఆర్ జగనన్నకాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా జరిగేలా చూడాలని బంటుమిల్లి ఎంపీపీ వెలివెల చిన్నబాబు కోరారు. బంటుమిల్లి మండలంలోని జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణంపై మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లబ్ధిదారులంతా తక్షణమే ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలే అధికారులు, సిబ్బంది కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వర్ణ భారతి, మండల హౌసింగ్ ఏ ఈ మణికంఠ, ఏపీఎం వై(యస్సార్ క్రాంతి పథకం), ఏపీవో (మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం), ఈ ఓ పి ఆర్ డి, వివిధ సచివాలయం ల డి డి వో లు, ఎనర్జీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు, సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డ్వాక్రా సిసిలు, బుక్ కీపర్లు, ఎనర్జీస్ టి ఏలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి వెలివెల చిన్నబాబు

పూజల్లో పాల్గొన్న మహిళలు

వాసవి మాత జయంతి మహోత్సవాలు

ప్రజాశక్తి-పెడన

ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి పురస్కరించుకొని పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి క్షేత్రంలో ఆదివారం నుంచి మంగళవారం వరకు మూడు రోజులు పాటు శ్రీ వాసవి అమ్మవారికి పూజలు, అభిషేకాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నట్టు పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కొల్లూరి చిన్నా తెలిపారు. శ్రీ వాసవి మాత జయంతి రోజున శ్రీ వాసవి అమ్మవారికి 18 రకాల ద్రవ్యములతో అభిషేకములు, ప్రత్యేక పూజలు, పాలాభిషేకం, శ్రీ వాసవి అమ్మవారి హెూమం కార్యక్రమాన్ని తమ్మన లలితా శంకర్ అన్నపూర్ణ దంపతులు నిర్వహించారని పేర్కొన్నారు. పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి వారి నేతృత్వంలో శ్రీ వాసవి అమ్మవారికి 51 రకాల వివిధ రకాల హారతులు సమర్పించారు. లక్ష కుంకుమ పూజా కార్యక్రమాన్ని కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం అవార్డుల ప్రధాన కమిటీ చైర్మన్ మామిడి వరప్రసాద్ కవితా రాణి దంపతులతో పాటు 50 మంది మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గౌరవాధ్యక్షులు తమన వెంకట సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి కేటీ మురళీకృష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొల్లూరి రాజా, ఉపాధ్యక్షులు కొల్లిపర నరసింహారావు, జల్లూరి రాంబాబు, కార్యవర్గ సభ్యులు జల్లూరి సత్యనారాయణ, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొత్త ఫణి భూషణరావు, పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు తమ్మన లక్ష్మీతాయారు, ప్రధాన కార్యదర్శి మామిడి సావిత్రి, జిల్లా వాసవి సేవాదళ్ వైస్ చైర్మన్ చిలకల లక్ష్మీ నాగ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

కన్నులపండువగా బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-కోడూరు

అభినవ మేల్కోటగా పేరుగాంచిన ఉల్లిపాలెం గ్రామం బ్రహ్మోత్సవ శోభతో ఉట్టిపడతోంది. గ్రామంలోని శ్రీ గోదా రాజ్యలక్ష్మి సమేత శ్రీమన్నారాయణ స్వామి వారి పుష్కర బ్రహ్మోత్సవాలను వైభవోపేతంగా నిర్వహిస్తున్నారు. ఏప్రిల్ 30వ తేదీన ప్రారంభమైన పుష్కర బ్రహ్మోత్సవాల్లో మూడు రోజులు పాటు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, తిరుమంజనసేవ తదితర పూజాది కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. మంగళవారం రాత్రి గ్రామంలోని రామాలయం వద్ద స్వామివారి ఎదుర్కోల ఉత్సవాన్ని కన్నుల పండుగ నిర్వహించారు. అష్టాక్షరి సంపత్ కుమార్ రామానుజన్ స్వామీజీ అనుగ్రహాభాషన చేశారు. బుధవారం ఉదయం శ్రీ గోదా, రాజ్యలక్ష్మి సమేత శ్రీమన్నారాయణ స్వామి వారి కల్యాణోత్సవాన్ని

అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయం వద్ద అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ఆలయ నిర్మాణం జరిగి 12 సంవత్సరాలు పూర్తి కావడంతో ఈ ఏడాది పుష్కర కళ్యాణాన్ని నిర్వహిస్తున్నట్లు స్వామీజీ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి స్వామి వారి పుష్కర కళ్యాణం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈనెల 4,5 తేదీల్లో కూడా స్వామివారి పుష్కర బ్రహ్మోత్సవాలు కొనసాగుతాయని తెలిపారు. ఆరోతేదీ నుంచి మహా కుంభాభిషేక మహోత్సవాలకు అంకురార్పణ చేయనున్నట్లు అష్టాక్షరి స్వామీజీ తెలిపారు. 6 నుంచి 12వ తేదీ వరకు ఈ కుంభాభిషేక మహోత్సవాలు జరుగుతాయని, 12న పూర్ణాహుతి అనంతరం ఆలయ ప్రాంగణం వద్ద లక్ష మంది భక్తులకు అన్న సమారాధన నిర్వహించేందుకు సంకల్పించినట్లు స్వామీజీ తెలిపారు.

రైతులకు పరిహారాన్ని అందించాలి : వర్ల

ప్రజాశక్తి-పమిడిముక్కల

ఇటీవల కురిసిన వర్షాలతో వరి, మొక్కజొన్న, పసుపు పంటలు నష్టపోయినందున బాధిత రైతాంగాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వర్ల కుమార్ రాజా కోరారు. పమిడిముక్కల మండలంలో ధూళిపూడిపాలెం, వీరంకిలాకు, మేడూరు గ్రామాల్లో టిడిపి నాయకులతో కలిసి ఆయన ఆయా పంటలను పరిశీలించారు. వర్షాలకు తడిసిన మొక్కజొన్నను పూర్తిగా ప్రభుత్వ కొనుగోలు చేసి వారికి న్యాయం

చేయాలని కోరారు. పంటల భీమా నమోదైనందున రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు

భట్లపెనుమర్రులో డ్రోన్ పై సర్వే

మొవ్వ : మండల పరిధిలోని భట్లపెనుమర్రు గ్రామంలో వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు - భూరక్ష పథకంలో భాగంగా మండల సర్వేయర్ ఏ.కిషోర్ బాబు ఆద్వర్యంలో మంగళవారం డ్రోన్ పై సర్వే చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి

కొండేటి ఇందిర, సర్పంచ్ మట్టా ఇందిర, ఉప సర్పంచ్ చలసాని వెంకటరత్నం, రీసర్వే డిప్యూటీ తహశీల్దారు కొడాలి శ్రీనివాసరావు, విఆర్ఓ తిరుపతమ్మ, విలేజ్ సర్వేయర్ ఆంజనేయులు పాల్గొన్నారు.

కృష్ణా వర్సిటీలో నూతన విద్యా విధానం



మాట్లాడుతున్న రామమోహనరావు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: కృష్ణా విశ్వవిద్యాలయం పరిధిలోని అనుబంధ కళాశాలల అధ్యాపకులకు నూతన విద్యా విధానంపై అవగాహనా సదస్సు మంగళవారం జరిగింది. మొగల్‌రాజపురంలోని పి.బి.సిద్ధార్థ కళాశాలలో జరిగిన సదస్సులో కృష్ణా విశ్వ విద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ కె.రామమోహనరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నుండి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ప్రతిపాదనకు అనుగుణంగా నూతన విద్యా విధానాన్ని అనుసరించి డిగ్రీ మూడు ప్రధాన సబ్జెక్టుల బదులు ఏకైక ప్రధాన సబ్జెక్టు ఉండేలా అన్ని కోర్సులలో పాఠ్య ప్రణాళిక మార్పులు జరిగాయని అన్నారు. నూతన మార్గదర్శకాలకి అనుగుణంగా అన్ని కళాశాలలు సమావేశాలు నిర్వహించుకుని తమ కోర్సులను మార్పులు చేసి విశ్వవిద్యాలయం అనుమతి పొందాలని సూచించారు. ఈ నూతన విధానం విద్యార్థి కేంద్రీకతమైందని తద్వారా విద్యార్థులు ఐచ్ఛికాంశాలు ఎంపిక చేసుకుని తమకు ఆసక్తిగల రంగంలో ఉపాధి అవకాశాలు పొందటానికి అవకాశం లభిస్తుందని వెల్లడించారు. అనంతరం కళాశాలకు సంబంధించిన ప్రాచార్యులు ఈ నూతన విధానంపై తమ సందేహాలను నివత్తి చేసుకున్నారు. కార్యక్రమంలో కష్ణ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామిరెడ్డి మాట్లాడుతూ విద్యా విధానంలో సంస్కరణల ద్వారా విద్యార్థులకు అధునాతన రంగాలలో ఉపాధి అవకాశాలు సాధించడానికి వెసులుబాటు కలుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కష్ణా విశ్వవిద్యాలయం కాలేజ్ డెవలప్మెంట్ కౌన్సిల్ కన్వీనర్, డీన్ డాక్టర్ రామశేఖర రెడ్డి, కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు, సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపల్ డాక్టరు ఎం. రమేష్ బాబు పాల్గొన్నారు.

కిడ్నీ మార్పిడిపై ప్రచారంలో నిజం లేదు : అమ్మన్న

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: కిడ్నీ మార్పిడి చికిత్సకు సంబంధించి తమ హాస్పిటల్‌పై జరగుతున్న ప్రచారంలో ఎంత మాత్రం నిజం లేదని అరుణ్ కిడ్నీ సెంటర్ అధినేత, ప్రఖ్యాత నెఫ్రాలజిస్టు డాక్టర్ నలమాటి అమ్మన్న తెలిపారు. సూర్యారావుపేటలోని అరుణ్ కిడ్నీ సెంటర్‌లో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తమ హాస్పిటల్లో 2012లో నిర్వహించిన కిడ్నీ మార్పిడి చికిత్సను వివాదాస్పదం చేస్తూ కొన్ని ప్రసార మాధ్యమాల్లో అసత్య కథనాలు ప్రసారమయ్యాయని చెప్పారు. తమ హాస్పిటల్లో నిర్వహించిన అన్ని చికిత్సల్లోనూ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ వచ్చామని, దాదాపు నాలుగు దశాబ్దాల తమ ప్రస్థానంలో ఏనాడూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించలేదని స్పష్టం చేశారు. కిడ్నీ మార్పిడి విషయంలో తాము నిబంధనలను కచ్చితంగా పాటించామని, సదరు వ్యవహారంలో వాస్తవాలను ప్రతిఒక్కరికీ తెలియజేసేందుకే ఈ సమావేశం ఏర్పటుచేశామని డాక్టర్ అమ్మన్న పునరుద్ఘాటించారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేయాలని కోరుతూ పటమట ఈసేవా కేంద్రం వద్ద కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈకార్యక్రమంలో సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి పిల్లి నరసింహారావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికు లసంక్షేమ బోర్డును ఏర్పాటుచేయాలని, పెండింగ్ క్లెయిమ్‌లు కాపాడుకునేందుకు ఈనెల9వ తేదీ నుండి రిలే నిరాహార దీక్షలను చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో విజయవాడ తూర్పు నగర అధ్యక్షులు వి.బి.రాజు, ఆగర్ల కమటీ కోశాధికారి హరికృష్ణ, చీపురుపల్లి సింహాచలం, శివ, మధు,న పలువురు కార్మికులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో కౌలు రైతు మృతి

ప్రజాశక్తి-వత్సవాయి: అనుమానాస్పద స్థితిలో ఓ కౌలు రైతు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని సింగవరం గ్రామ శివారులో చోటు చేసుకుంది. సింగవరం గ్రామానికి చెందిన కౌలు రైతు దేవపొంగు వెంకటేశ్వర్లు (56) అలియాస్ బోదాడ వెంకటేశ్వర్లు పెనుగంచిప్రోలు గ్రామ పరిధిలోని రైతు కొలగాని శ్రీనివాసరావుకు చెందిన రెండు ఎకరాలు పొలం కౌలు చేస్తున్నాడు. గత నెల 28వ తేదీన ఈడుబోయిన మొక్కజొన్న దంటులను కాల్చడం కోసం నిప్పుపెట్టాడు. ఈ సమయంలో ఈదురుగాలులకు పక్కనే ఉన్న దోప్పులపూడి సైదులుకు చెందిన 16 ఎకరాలు మంటలు ఇంకా వ్యాపించడంతో పక్క పొలానికి చెందిన కౌలు రైతు బొడ్డు రామ్మూర్తి తన పంట కాలి పోతుందోనని ఫైర్ స్టేషన్‌కి సమాచారం ఇచ్చారు. ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పి పంటను కాపాడారు. ఆ సమయంలో ఫైర్, పోలీసు వారిని చూసి దేవపొంగు వెంకటేశ్వర్లు పరారైనట్లు స్థానికులు చెబుతున్నారు. అప్పటినుండి కనిపించడం లేదు. దీనిపై కుమారుడు గోపి శనివారం ఫిర్యాదు చేశారు. మంగళవారం మధ్యాహ్నం పొలాలకు వెళ్లే రైతులు వెంకటేశ్వర్లు మృతదేహాన్ని గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. వత్సవాయి ఎస్ఐ అభిమన్యు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజా సమస్యలపై పోరాడిన ధర్మారావు

వర్ధంతి సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

ధర్మారావుకు నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-సింగ్‌నగర్: ఆరేపల్లి ధర్మారావు 4వ వర్ధంతి సభ మంగళవారం 58వ డివిజన్ కృష్ణ హోటల్ సెంటర్ వద్ద డివిజన్ కార్యదర్శి సిహెచ్.నాగార్జున అధ్యక్షతన జరిగింది. ధర్మారావు చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబురావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాబూరావు మాట్లాడుతూ ఆటో కార్మికునిగా జీవనం సాగిస్తూ సిపిఎం జోన్ బాధ్యతలు ధర్మారావు నిర్వహించారని తెలిపారు. సింగ్‌నగర్ ప్రాంతంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. విద్యాలయాలు అందుబాటులో లేని రోజుల్లో పిల్లలకు ట్యూషన్ పాయింటు ఏర్పాటు చేయటంతో పాటు యువకులకు వయోజన విద్యా కేంద్రాలు నడిపారని తెలిపారు. ధర్మారావు భార్య కార్పొరేటర్‌గా సేవలు అందించారన్నారు. బుడమేరు వరదలు, అగ్ని ప్రమాదాలు, సంభవించే సందర్భాలలో ప్రజలను ఆదుకునేందుకు సహాయక దళాలను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కొనియాడారు. ఇంటి పన్నుల పెంపుదలకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమం నడిపారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణారావు, కార్యదర్శి వర్గ సభ్యులు కే దుర్గారావు, టి ప్రవీణ్, నగర కమిటీ సభ్యులు చింతల శ్రీనివాస్, డివైఎఫ్ఐ నగర అధ్యక్ష కార్యదర్శులు యు.శివలింగేశ్వరరావు, ఎస్.కె నిజాముద్దీన్, పి పవన్ కుమార్, రామకష్ణ, ఎంఎన్ పాత్రుడు, సిహెచ్ నాగార్జున, పి.సాంబిరెడ్డి, పిఎస్ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కల్యాణం

ప్రజాశక్తి-భవానీపురం : శ్రీ దేవీ కరుమారి అమ్మన్ శక్తి పీఠం వద్ద జరుగుతున్న సహస్ర చండీ యాగం సందర్భంగా మంగళవారం ఆలయ ప్రాంగణంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. అలాగే భాల, కుమారి,సువాసిని పూజలు నిర్వహించారు. ప్రముఖ ఆధ్యాత్మకులు,యాబలూరి లోకనాథ్ శర్మ, ఎస్ ఏ ఎస్ కళాశాల కార్యదర్శి రాంపిళ్ల జయప్రకాష్, సమక్షంలో నవ దుర్గలకు పూజ,పుణ్య దంపతులకు పాదపూజలు నిర్వహించారు. అంతే గాకుండా ఏప్రిల్ 27 నుండి నిత్యం జరుగుతున్న ప్రధాన యాగశాల్లో సహస్ర చండీ యాగాలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. మరో యాగశాల్లో కుంకుమార్చనలో మహిళలు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

బాలవీరయ్య సంస్మరణ సభ

ప్రజాశక్తి-సింగ్‌నగర్: లక్ష్మీశెట్టి బాల వీరయ్య సంస్మరణ సభ సింగ్‌నగర్‌లోని ఆయన స్వగృహం వద్ద జరిగింది. బాలవీరయ్య చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. సభలో బాబూరావు మాట్లాడుతూ వీరయ్య ఆటో కార్మికుడిగా ఉంటూ ఆటో యూనియన్ నడుపుతూ పలు బాధ్యతలు నిర్వర్తించారని తెలిపారు. ఆటో కార్మికుల సమస్యలపై పని చేశారన్నారు. విజయవాడ మొట్టమొదటి కార్పొరేషన్‌లో పాత 19వ డివిజన్‌లో సిపిఎం గెలుపునకు కృషి చేశారని తెలిపారు. భార్య కాశమ్మ మహిళా సంఘంలో పనిచేస్తూ పార్టీ సభ్యురాలుగా, కుమారులు, కుమార్తెలు పార్టీ సానుభూతిపరులుగా కొనసాగుతున్నారని అన్నారు. ఎక్సెల్ చెత్త ఫ్యాక్టరీని దూర ప్రాంతాలకు తరలించాలని సాగించిన ఉద్యమంలో వీరయ్య, కాశమ్మ విశేషమైన కృషి సాగించారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణారావు, కార్యదర్శి వర్గ సభ్యులు కే దుర్గారావు, సిహెచ్ శ్రీనివాస్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు హనుమంతరావు, బ్రహ్మం, కోరుకొండ శ్రీనివాసరావు, ఐద్వా నగర ఉపాధ్యక్షురాలు ఎస్‌కే దేవి కుమారి, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి ఎస్‌కె నిజాముద్దీన్ పాల్గొన్నారు.

ఆశయాలు ఆదర్శం : యుటిఎఫ్

రామిరెడ్డికి నివాళులర్పిస్తున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ యుటిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ దాచూరి రామిరెడ్డి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని నేటి తరం ఉపాధ్యాయులు పనిచేయాలని యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కోశాధికారి మహేశ్వర వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. యుటిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ దాచురి రామిరెడ్డి వర్ధంతి కార్యక్రమం మంగళవారం సాయంత్రం నందిగామ యుటిఎఫ్ కార్యాలయం కంచర్ల సుబ్బారావు భవనంలో నిర్వహించారు. దాచురి రామిరెడ్డి చిత్రపటానికి యుటిఎఫ్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కోశాధికారి మహేశ్వర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దాచురి రామిరెడ్డి జీవితకాలం యూటీఎఫ్ సంఘం నిర్మాణం కోసం ఎంతో పోరాటం చేశారని ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం ఎనలేని పోరాటాలు చేసి వారి సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన కషి స్లాగనీయమని కొనియాడారు. దాచురి రామిరెడ్డి ఉపాధ్యాయ సంఘం నాయకుడిగానే కాకుండా మూడుసార్లు శాసన మండలి సభ్యులుగా పనిచేసే ఉపాధ్యాయులకు సంబంధించిన అనేక సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దాచురు రామిరెడ్డి ఆశయాలను నేటి తరం ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకొని పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నందిగామ మండల ప్రధాన కార్యదర్శి చిన్నం నరసింహారావు, ఆడిటర్ జి చార్లెస్, కోశాధికారి గడ్డం లక్ష్మీనారాయణ, యుటిఎఫ్ నాయకులు శ్రీనివాసరావు, నాగులు మీరా పాల్గొన్నారు.

360 మంది విద్యార్థులకు సత్కారం

ప్రజాశక్తి-విజయవాడ రూరల్: విజయవాడ రూరల్ మండలం నున్నలోని వికాస్ విద్యా సంస్థల నుండి 2022-23 విద్యా సంవత్సరంలో 360 మందికి పైగా విద్యార్థులు క్యాప్‌జెమినీ, ఇన్ఫోసిస్, ఐసిఐసిఐ మరియు ఇతర బహుళజాతి కంపెనీలలో ప్లేస్‌మెంట్‌లు పొందారు. ఈ సందర్భంగా కళాశాల క్యాంపస్‌లో ప్లేస్‌మెంట్ పొందిన విద్యార్థులందరినీ కళాశాల యాజమాన్యం మంగళవారం సన్మానించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ట్రై లాజిక్ సాఫ్ట్ సొల్యూషన్స్, హైదరాబాద్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ రవి కుమార్ వివిధ బహుళజాతి కంపెనీల్లో ప్లేస్‌మెంట్‌లు పొందిన విద్యార్థులను అభినందించారు. అనంతరం మాట్లాడుతూ, విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అన్నారు. పలు కంపెనీల్లో 360 ప్లేస్‌మెంట్లు సాధించిన వికాస్ విద్యాసంస్థల విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులు కేవలం విద్యార్హతలే కాకుండా ఇతర కార్యక్రమాల్లోనూ తమ ప్రతిభను కనబర్చాలని సూచించారు.గ్రామ/వార్డు సచివాలయాల్లో అనేక మంది వికాస్ విద్యాసంస్థల విద్యార్థులు ఉపాధి పొందారని ఆయన గుర్తు చేశారు. ప్లేస్‌మెంట్‌లు పొందేలా విద్యార్థులను ప్రోత్సహిస్తున్న సంస్థ యాజమాన్యాన్ని ఆయన ప్రశంసించారు. వికాస్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్స్ డాక్టర్ బి రమణ, డాక్టర్ బి రామమోహనరావు, ప్లేస్‌మెంట్ అధికారి ఎస్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్నోవా క్రిస్టా బుకింగ్స్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: టయోటా కిర్లోస్కర్ బోటార్ తమ నూతన ఇన్నోవా క్రిస్టా రెండు గ్రేడ్స్ ధరలను ప్రకటించినట్లు సంస్థ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ సూద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇన్నోవా క్రిస్టా జెడ్ఎక్స్, వీఎక్స్ వాహనాలను అత్యాధునిక పద్ధతులలో తీసుకువచ్చినట్లు తెలిపారు. ముఖ్యంగా వ్యాపారవేత్తలు, కార్పొరేట్ అవసరాలను తీర్చడం కోసం సరికొత్తగా ఈ వాహనాలను తీర్చిదిద్దినట్లు తెలిపారు. నూతన ఇన్నోవా క్రిస్టాను అన్ని టయోటా డీలర్ల వద్ద రూ.50 వేలు చెల్లించి బుక్ చేసుకోవచ్చని తెలిపారు. వినియోగారులు డీలర్ ఔట్‌లెట్లతో పాటుగా ఆన్‌లైన్‌లో కూడా బుక్ చేసుకునే అవకాశాన్ని కల్పించినట్లు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.